# వాయిస్ టుడే

www.Voicetodaynews.com
https://epaper.voicetodaynews.com

జనగాత్రం - మననేత్రం

Follow

పేజీలు 9

బుధవారం, జులై 12, 2023

HYDERABAD RANGAREDDY NALGONDA MAHABOOBNAGAR MEDAK KHAMMAM KARIMNAGAR WARANGAL NIZAMBAD ADILABAD


## ఎల్లో అలర్ట్.. తెలంగాణలో ఐదు రోజులు భారీ వర్షాలు !

తెలంగాణలో రాగల ఐదు రోజుల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. మంగళవారం నుంచి బుధవారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం, మంచిర్యర్రామ్మల్, నిజామాబాద్, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, నల్గొండ, ఖమ్మం, సూర్యాపేట జిల్లాల్లో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. పలుచోట్ల ఉరుములు, మెరుపులతో వానలు పడే సూచనలున్నాయని వెల్లడించింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, కరీంనగర్, పెద్దపల్లి, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, హబూబాబాద్, వరంగల్, హన్మకొండలో భారీ వానలు పడుతాయని చెప్పింది.

గురువారం నుంచి శుక్రవారం ఉదయం వరకు ఉమ్మడి ఆదిలాబాద్‌తో పాటు నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, కరీంనగర్, పెద్దపల్లి జిల్లాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడే అవకాశాలున్నాయని చెప్పింది.



## భారాసను ఓడించే శక్తి భాజపాకి మాత్రమే ఉంది: కిషన్‌రెడ్డి

హైదరాబాద్: భారాసను ఓడించే శక్తి భాజపాకి మాత్రమే ఉందని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి అన్నారు. భాజపా రాష్ట్ర కార్యాలయంలో కిషన్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర పధాదికారుల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎమ్మెల్యేలు, ఎంపీలు, జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఎంపీలు, పదాధికారులు హాజరయ్యారు. వచ్చే మూడు నెలలు సమగ్రంగా ప్రణాళిక చేసుకుని ప్రజల వద్దకు వెళ్లాలని నేతలకు దిశా నిర్దేశం చేశారు. భారాసను ఓడించి తెలంగాణలో అవినీతిరహిత ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామన్నారు. భారాస ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై నిరంతరం పోరాటం చేయాలని కిషన్ రెడ్డి పిలుపునిచ్చారు. భాజపా పోరాటంలో ప్రజలను సంఘటితం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

## ఐజీఎస్టీ బకాయిలు వెంటనే ఇవ్వాలి

**జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో ఆర్థికశాఖ మంత్రి హరీశ్‌రావు**

**పోలవరంపై కేంద్రమంత్రికి ఫిర్యాదు**

**వెనుకబడిన జిల్లాలకు నిధులు కేటాయించాలని నిర్మలకు వినతిపత్రం**



న్యూఢిల్లీ, జూలై 11: తెలంగాణ వాటా కింద రావాల్సిన ఐజీఎస్టీ బ కాయిల అంశాన్ని పరిష్కరించాలని ఆర్థిక, వైద్యారోగ్యశాఖల మంత్రి హరీశ్‌రావు కోరారు. మంగళవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షత జరిగిన 50వ జీఎస్టీ కౌన్సిల్ సమావేశానికి హాజరైన మంత్రి పలు అంశాలను లేవనెత్తారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఐజీఎస్టీ బకాయిల అంశాన్ని పరిష్కారించాలని చాలా కాలంగా కోరుతున్నా ఫలితం లేకుండా పోయిందని పేర్కొన్నారు. మ హారాష్ట్రకు చెందిన ఒక ట్యాక్స్ పేయర్ తెలంగాణకు రూ. 82 కోట్లు చెల్లించాల్సి ఉన్నదని తెలిపారు. ఆ ట్యాక్స్ పేయర్ కూడా దీనిని అంగీకరించారని పేర్కొన్నారు. తనకు రీఫండ్ రాగానే చెల్లిస్తామని క్లారిటీ ఇచ్చినా ఇంకా పెండింగ్‌లోనే ఉండిపోయిందని వివరించారు. గతంలో హామీ ఇచ్చినట్టుగా ఇలాంటి అంశాల సత్వర

- మిగతా 2వ పేజీలో

# బీఆర్ఎస్.. అంతర్గత కుమ్ములాటలు..

# అధిష్టానానికి అగచాట్లు



**ఎమ్మెల్యేల స్థాయిలో రచ్చకెక్కుతున్న విభేదాలు.. మండలాల్లోనూ ఇదే తీరు**

**టికెట్లు ప్రకటించే వేళ పరిణామాలు**

**పరిష్కరించకుంటే.. పార్టీకి చేటే అంటున్న విశ్లేషకులు**

హైదరాబాద్ జూలై 11 (వాయిస్ టుడే): ఎన్నికలు సమీపిస్తున్న వేళ.. మరో వారం పది రోజుల్లో పోటీదారుల జాబితాను సైతం విడుదల చేస్తారని వార్తలు వినిపిస్తున్న వేళ.. అధికార పార్టీలో అంతర్గత కుమ్ములాటు, కొట్లాటలు అధిష్టానానికి తలపోటుగా మారుతున్నాయి. రోజు రోజుకీ ఇవి సృతి మించుతుండడంతో.. ఎలా సర్దిచెప్పాలో అర్థం కాని పరిస్థితుల్లో పార్టీ అధిష్టానం, ముఖ్యంగా గులాబీ కేసీఆర్ తీవ్ర అసహనానికి గురవుతున్నారని సమాచారం. వీటికి వీలైనంత త్వరగా ఫుల్‌స్టాప్ పెట్టకపోతే పార్టీకి ఎన్నికల్లో చేటు తెస్తుందని విశ్లేషకులు అంటున్నారు.

### బజారున పడుతున్న ఎమ్మెల్యేలు..

బీఆర్ఎస్‌లో నెలకొన్న తాజా అసంతృప్త పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటే.. ఎమ్మెల్యే స్థాయి నేతలే బజారుకెక్కి కొట్లాడుకోవడం.. క్రమశిక్షణ గల పార్టీగా పేరున్న బీఆర్ఎస్‌కు అపప్రదను తీసుకొస్తోంది. కడియం శ్రీహరి, రాజయ్యలు గత కొన్ని రోజులుగా డైలీ సీరియల్ తరహాలో ఒకరికొకరు తిట్టుకోవడం, ఒకరి కుటుంబ విషయాల గురించి ఇంకొకరు మాట్లాడడం... ఇంకా ముందుకెళ్లి.. పుట్టు పూర్వోత్తరాల గురించి విమర్శలు చేయడం.. వారి దిగజారుడు తనానికి నిదర్శనంగా కనిపిస్తోంది. దీంతో.. బీఆర్ఎస్ పార్టీలో ఇలాంటి పరిస్థితిని ఎప్పుడూ ఊహించలేదని స్థానిక నాయకులు, ఆయా నేతల వర్గీయులు సైతం అంతర్గతంగా మాట్లాడుకుంటున్నారు.

### రెడ్యానాయక్.. మరో షాక్..

కడియం, రాజయ్యల ఎపిసోడ్ నడుస్తుండగానే.. డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్.. తాజా వ్యాఖ్యలు పార్టీలో అంతర్గత కుమ్ములాటలకు దారి తీసేలా ఉన్నాయని విశ్లేషకులు అంటున్నారు. ఆయన తాజాగా ఓ సభలో మాట్లాడుతూ.. డోర్నకల్ టికెట్‌ను పార్టీ అధినేత కేసీఆర్ తనకే కేటాయించారని చెప్పుకున్నారు. వాస్తవానికి ఇక్కడ బీఆర్ఎస్ పార్టీ ఓడిపోయే స్థితిలో ఉందని సిటింగ్ ఎమ్మెల్యేకి టికెట్ ఇస్తే కష్టమనే అభిప్రాయాలున్నాయి. అంతేకాకుండా.. రెడ్యానాయక్ తాజా ప్రకటనతో.. ఇక్కడ ఈ సారి ఎమ్మెల్యే టికెట్ ఆశిస్తున్న మంత్రి సత్యవతి రాథోడ్ పరిస్థితి ఏంటనే ప్రశ్న మొదలైంది. అంతేకాకుండా.. రెడ్యా నాయక్ ప్రకటనతో.. సత్యవతి రాథోడ్ అనుచరులు మండలాల స్థాయిలో వైరి వర్గంపై విరుచుకు పడుతున్నట్లు తెలుస్తోంది.

### ఖమ్మంలోనూ అదే పరిస్థితి..

మరోవైపు.. ప్రస్తుతం అందరికీ హాట్ టాపిక్‌గా మారిన ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ బీఆర్ఎస్‌కు అసంతృప్త స్వరాలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా రేగా కాంతారావు అంటే ఆ పార్టీలో గిట్టని నాయకుల సంఖ్య రోజు రోజుకీ పెరుగుతోంది. ఆయన వ్యవహార శైలి, ఇతర నేతలతో పొసగకపోవడం వంటి కారణాలతో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనూ బీఆర్ఎస్‌లోనే రెండు, మూడు వర్గాలు ఏర్పడ్డాయి. ఒక వర్గం ఓటమికి మరో వర్గం కృషి చేసేంత తారా స్థాయికి విభేదాలు చేరుకుంటున్నాయి.

### మండలాల్లో మరింత ఘోరం..

ఎమ్మెల్యేల స్థాయిలోనే పరిస్థితులు ఇలా ఉంటే.. మండలాల స్థాయిలో ఇంకా తీసికట్టుగా పార్టీలో కుమ్ములాటలు జరుగుతున్నాయి. మండల స్థాయిలో ద్వితీయ శ్రేణి నాయకులు, జడ్పీటీసీ, ఎంపీటీసీల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమనేలా గొడవలు జరుగుతున్నాయి. అంతే కాకుండా.. ఈ సారి సిటింగ్‌ల స్థానంలో టికెట్ ఆశిస్తున్న ద్వితీయ శ్రేణి నేతలు.. పని కట్టుకుని.. ఎమ్మెల్యేలపై వ్యతిరేక ప్రచారానికి తెరతీస్తున్నారనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి.



### ఇప్పటికే నోటి మాటగా ఖరారు.. తకరారు..

మరోవైపు.. జిల్లాల్లో విస్తృత పర్యటనలు చేస్తూ.. పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నింపుతున్న హరీశ్‌రావు, కేటీఆర్‌లు.. ఆయా నియోజకవర్గాల్లో టికెట్ లభించే నేతల విషయంలో నోటి మాటగా ఖరారు చేసిన సంగతి తెలిసిందే. దీంతో.. సదరు నియోజకవర్గాల్లో టికెట్ ఆశిస్తున్న ఇతర నేతలు.. పార్టీకి వ్యతిరేకంగా పని చేసే సంకేతాలు కనిపిస్తున్నాయి. అయితే తాజాగా తుంగతుర్తి ఎమ్మెల్యే గాదారి కిశోర్‌కు మళ్లీ టికెట్ ఇవ్వనున్నట్లు కేటీఆర్ సూచన ప్రాయంగా పేర్కొనడం.. పార్టీలో వ్యతిరేక వర్గాన్ని పెంచుతోంది. అంతేకాకుండా.. గాదారి కిశోర్ గత నెల మాదిగ కులస్థులపై చేసిన వ్యాఖ్యలు ఆ కులంలో బాగా వ్యతిరేకతలను పెంచాయి. వీటిని పరిగణించకుండా.. ప్రకటించడంతో ఆ వర్గం ఓట్లు బీఆర్ఎస్‌కు పడవనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి.



### గ్రేటర్‌లో కూడా..

అధికార పార్టీ నేతలు కనుసన్నలలో ఉండే.. గ్రేటర్ హైదరాబాద్‌లోనూ పార్టీలో వర్గపోరు ఘటనలు నిత్యం వెలుగులోకి వస్తున్నాయి. ముఖ్యంగా మంత్రులు

- మిగతా 2వ పేజీలో

## ఇరిగేషన్, ఇతర శాఖల్లో వీఆర్‌ఏల సర్దుబాటు

**కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రివర్గ ఉప సంఘం.. నేటి నుంచి వీఆర్‌ఏల అభిప్రాయాల సేకరణ**

**పంచాయతీ కార్యదర్శుల క్రమబద్ధీకరణకు ఓకే.. ఉన్నతస్థాయి సమీక్షలో సీఎం కేసీఆర్ నిర్ణయం**

హైదరాబాద్, జూలై 11: వీఆర్‌ఏలను వారి విద్యార్హతలను బట్టి ఇరిగేషన్ సహా ఇతర శాఖల్లో సర్దుబాటు చేసి వారి సేవలు వినియోగించుకోవాలని ప్రభుత్వం నిర్ణయించింది. సీఎం కేసీఆర్ మంగళవారం సచివాలయంలో నిర్వహించిన ఉన్నతస్థాయి సమీక్షలో వీఆర్‌ఏల సర్దుబాటుతో పాటు ఇతర అంశాలపై చర్చించారు. వీఆర్‌ఏలతో చర్చించి వారి అభిప్రాయాలు సేకరించాలని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మంత్రి కేటీఆర్ ఆధ్వర్యంలో మంత్రు లు జగదీశ్ రెడ్డి, సత్యవతి రాథోడ్‌తో కూడిన మంత్రివర్గ ఉపసంఘం ఏర్పాటు చేశారు. ఇది వీఆర్‌ఏలతో బుధవారం నుంచి చర్చలు ప్రారంభించనుంది. దాని సూచనల ప్రకారం నిర్ణయం తీసుకుని వీఆర్‌ఏల సేవల్ని వినియోగించుకోవాలని సీఎస్ శాంతికుమారిని ఆదేశించారు. ప్రొబెషనరీ కాలాన్ని పూర్తి చేసుకున్న పంచాయతీ కార్యదర్శులు నిర్దేశిత లక్ష్యాల్ని మూడింట రెండొంతులు సాధిస్తే క్రమబద్ధీకరించాలని సమావేశంలో నిర్ణయించారు. వారిని పనితీరు జిల్లాస్థాయిలో

- మిగతా 2వ పేజీలో



## మిర్చి బజ్జి కోసం అంబులెన్స్ సైరన్..!

**హైదరాబాద్‌లో ఓ డ్రైవర్ నిర్వాకం.. వీడియో వైరల్**

**అత్యవసర సమయాల్లో మాత్రమే సైరన్ వాడాలి: డీజీపీ**

హైదరాబాద్, హిమాయత్‌నగర్, జూలై 11: చల్లటి సాయంత్రం.. వేడి వేడి మిర్చి బజ్జీలు తింటే భలే ఉంటుంది కదా.. ఇంకేం ఈ ఆలోచన వచ్చిందే తడవు ఆ డ్రైవర్ అంబులెన్స్ ఎక్కాడు. సైరన్ మోగించుకుంటూ బయల్దేరాడు. ప్రాణాపాయ స్థితిలో ఉన్న రోగులను ఆస్పత్రికి చేర్చే అత్యవసర సమయాల్లో మోగించాల్సిన అంబులెన్స్ సైరన్‌ను ఆ డ్రైవర్ ఇలా మిర్చి బజ్జీల కోసం వినియోగించాడు. ట్రాఫిక్ రద్దీతో ఉన్న హైదరాబాద్ నారాయణగూడ వైఎంసీఏ సర్కిల్ వద్ద రోడ్డుపై సైరన్ మోగిస్తూ రయ్...రయ్‌మని దూసుకుపోయాడు. ఆ సైరన్ విన్న ట్రాఫిక్ పోలీసు.. ఎవరైనా ప్రాణాపాయంలో ఉన్నారేమో అనుకుని వెంటనే ట్రాఫిక్ ఆపి దారి ఇప్పించాడు. తీరా చూస్తే... ఆ అంబులెన్స్‌ను డ్రైవర్ అక్కడే కొద్దిదూరంలో ఉన్న మిర్జి బజ్జీ దుకాణం వద్ద ఆపాడు. ఆ డ్రైవర్, అందులో ఉన్న సిబ్బంది కిందకు దిగి తీరిగ్గా మిర్చి బజ్జీలు తినడం ప్రారంభించారు. అది గమనించిన ట్రాఫిక్ పోలీసుకు చిర్రెత్తుకొచ్చింది. వెంటనే అంబులెన్స్ వద్దకు వచ్చి సైరన్ ఎందుకు మోగించావని ఆగ్రహం వ్యక్తం చేశాడు. ఈ ఘటనను కానిస్టేబుల్ వీడియో తీశాడు. ఆ వీడియోను డీజీపీ అంజనీ కుమార్ ట్విటర్‌లో షేర్ చేస్తూ.. అత్యవసర సమయాల్లో మాత్రమే అంబులెన్స్ డ్రైవర్లు సైరన్ మోగించాలని సూచించారు. ఈ విషయంలో ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అనవసరంగా సైరన్ మోగించే వారిపై చట్టప్రకారం చర్యలు తప్పవని డీజీపీ ట్విటర్‌లో హెచ్చరించారు. డీజీపీ స్వయంగా ఆ వీడియోను షేర్ చేయడంతో సోషల్ మీడియాలో ఇది వైరల్ అయింది. కాగా, తెలంగాణ రాష్ట్ర కేడర్‌కు అలాట్ అయ్యి రాష్ట్ర వ్యాప్తంగా వేర్వేరు ప్రాంతాల్లో విధుల్లో ఉన్న 74 ఆర్ఆర్ బ్యాచ్‌కు చెందిన ఐదుగురు ఐపీఎసలకు డీజీపీ కార్యాలయంలో మంగళవారం ఒక్కరోజు వర్క్‌షాప్ నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన ఐపీఎసలతో డీజీపీ అంజనీ కుమార్ భేటీ అయ్యారు.

## ఉచిత విద్యుత్తు వెనుక కమీషన్ల కక్కుర్తి

**కేసీఆర్ 24 గంటల నినాదం అందుకే.. రైతులను మోసగిస్తున్న బీఆర్ఎస్**

**అమెరికాలో ఎన్నారైలతో భేటీలో రేవంత్ వ్యాఖ్యలు**

**భగ్గుమన్న బీఆర్ఎస్.. ఉచిత విద్యుత్తు రద్దుకు**

**కాంగ్రెస్ కుట్ర చేస్తోందన్న మంత్రులు**

**నిరసనలు, దిష్టిబొమ్మల దహనానికి కేటీఆర్ పిలుపు**



హైదరాబాద్, జూలై 11: ఉచిత విద్యుత్తు విషయంలో రాష్ట్ర ప్రజలను సీఎం కేసీఆర్ మభ్యపెడుతున్నారని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు. కేవలం విద్యుత్తు సంస్థల వద్ద కమీషన్లకు కక్కుర్తి పడి వ్యవసాయానికి 24 గంటల విద్యుత్తు అన్న స్లోగన్‌ను తెచ్చారన్నారు. ఇలాంటి ఉచితాలపై అనుచితంగా వ్యవహరించవద్దని, దానిని స్వార్థానికి వాడుకోవద్దని హితవు పలికారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న రేవంత్.. ఎన్నారైలతో జరిగిన సమావేశంలో ఈ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్ పార్టీ

- మిగతా 2వ పేజీలో

## ఉచిత విద్యుత్ అడ్డుకోవాలన్నది కాంగ్రెస్ దుర్మార్గపు ఆలోచన: కేటీఆర్



హైదరాబాద్: రైతులకు ఉచిత విద్యుత్ రద్దు చేయాలని కాంగ్రెస్ దుర్మార్గపు ఆలోచన చేస్తోందని మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. గతంలోనూ రైతులకు విద్యుత్ ఇవ్వకుండా గోసపెట్టారని విమర్శించారు. రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ మరోసారి బయటపెట్టిందన్నారు. కాంగ్రెస్ ఆలోచనల్ని తెలంగాణ రైతులు, ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ఆలోచనా విధానాలపై ఇవాళ, రేపు భారాస నిరసనలకు పిలుపునిచ్చింది. ప్రతి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలు దహనం చేయాలని కోరింది. "ఉచిత విద్యుత్ రద్దుకు కాంగ్రెస్ కుట్రలు చేస్తోంది. 24 గంటల ఉచిత విద్యుత్ వెలుగుల్ని వదులుకుందామా? కటిక చీకట్ల కాంగ్రెస్ కాలాన్ని మళ్లీ తెచ్చుకుందామా? చైతన్యవంతమైన తెలంగాణ రైతులు ఆలోచించుకోవాలి. ఉచిత విద్యుత్‌కు ఉరి వేసేందుకు

- మిగతా 2వ పేజీలో

## ఇరిగేషన్, ఇతర శాఖల్లో వీఆర్ఏల సర్దుబాటు

(మొదటి పేజీ తరువాయి)

ఏర్పాటు చేసిన కమిటీ పరిశీలించనుంది. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శుల పాత్ర అభినందనీయమని, ఇతర రాష్ట్రాలతో పోటీపడి తెలంగాణ పల్లెలు సాధించిన జాతీయ అవార్డుల్లో వారి కృషి ఉందని సీఎం అభినందించారు. బీఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో నిర్మాణం పూర్తయిన నల్లపోచమ్మ ఆలయం, మసీదు, చర్చిని ఒకే రోజు ఆగస్టు 25న ప్రారంభించాలని సీఎం నిర్ణయించారు. ఆయా మత పెద్దల్ని సంప్రదించి తేదీ ఖరారు చేశారు. కాగా, 'చీఫ్ మినిస్టర్స్ షెడ్యూల్డ్ ట్రైబ్స్ ఆంత్రప్రెన్యూర్‌షిప్, ఇన్నోవేషన్ స్కీం'లో లబ్ధి పొందిన ఎస్టీ యువత సాధించిన విజయాలపై గిరిజన సంక్షేమ శాఖ ప్రచురించిన పుస్తకాన్ని కేసీఆర్ ఆవిష్కరించారు.

## బీఆర్ఎస్.. అంతర్గత కుమ్ములాటలు.. అధిష్టానానికి అగచాట్లు

(మొదటి పేజీ తరువాయి)

మల్లారెడ్డి, తలసాని శ్రీనివాస్ యాదవ్‌ల నియోజకవర్గాల్లో పార్టీ నేతలు నిత్యం కొట్లాడుకుంటున్నారు. కానీ.. ఈ నేతలు మాత్రం తమ వర్గం వారిని ప్రోత్సహిస్తూ.. వైరి వర్గం వారిని విస్మరిస్తున్నారని, సమస్య పరిష్కారం బదులు పెరిగేలా వారి ధోరణి ఉందనే అభిప్రాయాలు వినిపిస్తున్నాయి. దీంతో.. నిత్యం అధినేత కేసీఆర్ దృష్టిలో ఉండే.. గ్రేటర్‌లోనే పరిస్థితులు చక్కబెట్టకపోతే.. జిల్లాల్లో ఎలా పరిష్కారం అవుతాయనే ప్రశ్న తలెత్తుతోంది.

**లిస్ట్ వచ్చాక.. మరింత అలజడి..**

గులాబీ బాస్ కేసీఆర్ ఆలోచన ప్రకారం.. ఈ నెల 15వ తేదీన 70 నుంచి 80 మంది ఎమ్మెల్యేలతో తొలి జాబితా విడుదల చేయనున్నారు. దీంతో.. ఆ జాబితాలో చోటు లభించని సిటింగ్‌లు, టికెట్ ఆశావాహులు.. నియోజక వర్గాల్లో మరింత అలజడికి కారణమవుతారనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. తనకు టికెట్ రాకపోయినా.. తన ప్రత్యర్థికి టికెట్ వస్తే తట్టుకోలేని విధంగా నేతల అంతర్గతం ఉంటుందని అలాంటి వారు కలహాలకు కాలు దువ్వుతారనే విశ్లేషణలు మొదలయ్యాయి.

**అధినేత.. జోక్యం చేసుకుంటేనే..**

పార్టీలో ఈ స్థాయిలో కుమ్ములాటలు, కలహాలు జరుగుతున్న నేపథ్యంలో.. గులాబీ బాస్ కేసీఆర్ ట్రబుల్ షూటింగ్ చర్యలు చేపట్టాలనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. నేను చెప్పిందే వేదం అనే విధంగా బాస్ వైఖరి ఉంటే.. దాన్ని పాటించే నేతలు ఇప్పుడు లేరని.. గత పదేళ్లుగా పార్టీ కోసం పని చేస్తూ.. టికెట్ ఆశిస్తున్న వారు టికెట్ రాకపోతే సహనం కోల్పోతారని.. ఈ విషయాన్ని కేసీఆర్ గ్రహించి వారికి తగిన హామీ ఇస్తేనే పార్టీ గెలుపు కోసం కృషి చేస్తారని రాజకీయ విశ్లేషకులు అంటున్నారు.

మొత్తంగా చూస్తే.. క్రమశిక్షణకు మారు పేరుగా నిలిచే ప్రాంతీయ పార్టీలో.. అందులోనూ కేసీఆర్ మాటకు ఎదురు లేదనే సాగిన బీఆర్ఎస్‌లో పరిస్థితులు తారుమారవడం చర్చనీయాంశంగా మారింది.

## ఐజీఎస్టీ బకాయిలు వెంటనే ఇవ్వాలి

(మొదటి పేజీ తరువాయి)



పరిష్కారానికి వెంటనే అధికారుల బృందాన్ని కానీ, మంత్రుల బృందాన్ని కానీ ఏర్పాటు చేయాలని సూచించారు.

ఈ ప్రతిపాదనకు మంత్రి నిర్మల సానుకూలంగా స్పందించినట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో వెనుకబడిన జిల్లాల అభివృద్ధికి నిధులు విడుదల చేయాలని కోరుతూ ఆమెకు వినతిపత్రం అందించారు. అనంతరం కేంద్ర జల్‌శక్తి మంత్రి గజేంద్రసింగ్ షెకావత్‌ను ఆయన నివాసంలో కలిసిన మంత్రి హరీశ్‌రావు తెలంగాణకు నీటి కేటాయింపులు పెంచాలని కోరుతూ వినతిపత్రం అందించారు. కృష్ణా జలాల్లో ఈ ఏడాది తెలంగాణకు కచ్చితంగా 50 శాతం జలాలు ఇవ్వాలని కోరారు. గోదావరిలో పెండింగ్ ప్రాజెక్టులో సీడబ్ల్యూసీ క్లియరెన్స్‌లు కూడా పెండింగ్‌లు ఉన్నాయని, సమ్మక్క బ్యారేజీ, సీతారామ ప్రాజెక్టులకు, సెకండ్ టీఎంసీకి సంబంధించినటువంటి అంశాలు, 3 టీఎంసీలకు సంబంధించిన అంశాలు వంటి వాటికి వెంటనే క్లియరెన్స్ ఇవ్వాలని కోరినట్టు తెలిపారు. డెడ్ స్టోరేజీ నీటిని వాడుకునేలా ఏపీ ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టును నిర్మిస్తున్నదని, దీని వల్ల గోదావరి జలాల్లో హక్కును కోల్పోయే ప్రమాదం ఉన్నదని ఆందోళన వ్యక్తం చేశారు. దీనిపై విచారణ జరపాలని మంత్రిని కోరినట్టు హరీశ్‌రావు వివరించారు.

## ఉచిత విద్యుత్ అడ్డుకోవాలన్నది కాంగ్రెస్ దుర్మార్గపు ఆలోచన: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను తిప్పికొట్టాలి. 24 గంటల ఉచిత కరెంట్ రద్దు చేసి..3 గంటల కరెంట్ మాత్రమే ఇస్తామనడం కాంగ్రెస్ రాక్షస బుద్ధికి నిదర్శనం. కాంగ్రెస్ కాలంలో కరువులు, కన్నీళ్లు, కటిక చీకట్లు, అప్పులు, ఆత్మహత్యలతో అన్నదాతలు గోస పడ్డారు. ఇక్కడి రైతులు పడ్డ కష్టాలు, అనుభవించిన బాధలను తెలంగాణ ఎన్నటికీ మర్చిపోదు. ఉచిత విద్యుత్‌ను ఎత్తివేసి మోటర్లుకు మీటర్లు పెట్టాలని రాష్ట్రం మెడపైన కేంద్రం కత్తిపెట్టినా ప్రభుత్వం లొంగిపోలేదు" అని కేటీఆర్ తెలిపారు.

## బీసీ కులవృత్తులకు ఆర్థిక సాయం.. రూ.400 కోట్లు విడుదల!

హైదరాబాద్: ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు నేతృత్వంలోని తెలంగాణ ప్రభుత్వం బీసీ కులవృత్తులకు రూ.లక్ష ఆర్థిక సాయం ప్రకటించిన విషయం తెలిసిందే. ప్రస్తుతం కులవృత్తులు, చేతివృత్తి పనుల చేసుకునే బీసీ కుటుంబాలకు ఆర్థిక సాయం అందించే పథకానికి అర్హుల ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం ప్రారంభించింది. ఈ క్రమంలోనే పథకానికి రూ.400కోట్ల నిధులను బీసీ సంక్షేమ శాఖ విడుదల చేసింది. ఈ నిధులను పథకం కింద ఎంపికైన లబ్ధిదారులకు అందించనున్నారు. అన్ని వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా ముందుకెళ్తోన్న తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలో కులవృత్తులు, చేతివృత్తులకు చేయూతనందించేందుకు ఆర్థిక సాయం ప్రకటించింది. కులవృత్తులు, చేతివృత్తులపై ఆధారపడి జీవిస్తున్న వారికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించాలని నిర్ణయించింది. ఇందుకు సంబంధించిన వెబ్‌సైట్ ప్రారంభించగా.. పథకానికి దరఖాస్తులు వెల్లువెత్తాయి. ఆర్థిక సాయం కోసం విశ్వ బ్రహ్మణులు, నాయీ బ్రహ్మణులు, రజకులు, కుమ్మరి, మేదరి తదితర కులాలకు చెందిన వారు వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసుకున్నారు. అర్హులైన కులవృత్తులు, చేతివృత్తి పనులు చేసుకుంటున్న వారికి పనిముట్లు, ముడిసరుకు కొనుగోలు కోసం ఈ ఆర్థిక సాయాన్ని అందిస్తున్నది.

# ఉచిత విద్యుత్తు వెనుక కమీషన్ల కక్కుర్తి

(మొదటి పేజీ తరువాయి)

అధికారంలోకి వస్తే వ్యవసాయానికి 24 గంటల పాటు నాణ్యమైన ఉచిత విద్యుత్తును కొనసాగిస్తారా? అంటూ ఓ ఎన్నారై అడిగిన ప్రశ్నకు రేవంత్ బదులిస్తూ.. తెలంగాణలో 95 శాతం మంది రైతులు 3 ఎకరాల లోపు భూమి ఉన్న చిన్న, సన్నకారు రైతులని తెలిపారు. ఒక ఎకరాకు నీరు పారించడానికి ఒక గంట కరెంటు సరిపోతుందని, ఈ చొప్పున 3 ఎకరాల భూమికి నీళ్లు పట్టాలంటే 3 గంటల నిరంతర విద్యుత్తు అవసరమవుతుందని చెప్పారు. 8 గంటలపాటు నాణ్యమైన విద్యుత్తును ఇచ్చినా మొత్తంగా నీళ్లు పడతాయన్నారు. కానీ, రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్తు ఎక్కడా అందడంలేదని తెలిపారు. అయితే రేవంత్‌రెడ్డి చేసిన ఈ వ్యాఖ్యలు ఉచిత విద్యుత్తును రద్దు చేసే దిశగా ఉన్నాయని అధికార బీఆర్ఎస్ నేతలు, మంత్రులు ఆరోపించారు. ఈ పథకం రద్దుకు కాంగ్రెస్ పార్టీ కుట్ర చేస్తోందని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ అన్నారు. దీనిపై బీఆర్ఎస్ శ్రేణులు నిరసనలు, కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మలను దహనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం ఆ పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని పలు చోట్ల కాంగ్రెస్ దిష్టిబొమ్మలను దహనం చేశారు. బుధవారం కూడా నిరసనలు కొనసాగించనున్నట్లు ప్రకటించారు.

**రేవంత్ వ్యాఖ్యల వక్రీకరణ..**

ఉచిత విద్యుత్తుపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను బీఆర్ఎస్ వక్రీకరించిందని కాంగ్రెస్ ఆరోపించింది. రాష్ట్రంలో కాంగ్రెస్ పుంజుకుంటుండడంతో బద్‌నాం చేసేందుకు బీఆర్ఎస్ నేతలు కుట్రలు పన్నుతున్నారని మండిపడింది. 24 గంటల ఉచిత విద్యుత్తు వెనుక కేసీఆర్ అవినీతిని బయటపెట్టడంలో భాగంగానే రేవంత్ ఆ వ్యాఖ్యలు చేశారని ఆ పార్టీ నేతలు మధుయాష్కిగౌడ్, మహేశ్‌కుమార్‌గౌడ్, మల్లు రవి, కోదండరెడ్డి తదితరులు తెలిపారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్తు ఇవ్వాలన్నది కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు.

మరోవైపు తన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారంపై రేవంత్‌రెడ్డి స్పందిస్తూ ఒక ప్రకటన విడుదల చేశారు. తమ పార్టీ నేత రాహుల్‌గాంధీపై అనర్హత వేటుకు నిరసనగా ఏఐసీసీ పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా టీపీసీసీ తలపెట్టిన సత్యాగ్రహ దీక్షను నీరుగార్చేందుకు బీఆర్ఎస్ కుట్ర చేస్తోందని ఆరోపించారు. అందులో భాగంగానే అసత్య, అసందర్భ అంశాన్ని తెరపైకి తెచ్చి చిల్లర హడావుడి చేస్తోందని ధ్వజమెత్తారు. తద్వారా ప్రధాని మోదీని కాపాడే ప్రయత్నం చేస్తోందని, ఈ చర్యతో బీజేపీకి బీఆర్ఎస్ బీటీమ్ అనే విషయం మరోసారి నిరూపితమయిందని అన్నారు. కిషన్‌రెడ్డి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడయ్యాక ఆ రెండు పార్టీల ఫెవికాల్ బంధం మరింత బలపడిందన్నారు.

**కాంగ్రెసకు అధికారం ఖాయమని తేలిపోవడంతోనే..**

రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయమనే విషయం తేలిపోవడంతో బీఆర్ఎస్ మంత్రులు, నేతలు అమెరికాలో తాను అనని మాటలను అన్నట్లుగా చెబుతూ దుష్ప్రచారానికి తెగబడ్డారని రేవంత్‌రెడ్డి మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రకటించిన రైతు డిక్లరేషన్ ప్రజల్లోకి విస్తృతంగా వెళ్లడం, రైతుల్లో భరోసా నింపడంతో ఇప్పటికే రైతుల విశ్వాసం కోల్పోయిన బీఆర్ఎసకు వణుకు పుట్టిందని, అందుకే చిల్లర ప్రచారాలకు దిగిందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు 12 గంటలపాటు కూడా నాణ్యమైన ఉచిత విద్యుత్తు ఇవ్వడంలేదని, రాష్ట్రంలోని ఏ సబ్‌స్టేషన్‌కు వెళ్లినా ఈ విషయం తెలుస్తుందని పేర్కొన్నారు. 24 గంటల విద్యుత్తు ఇస్తున్నట్టు రైతులను కేసీఆర్ మోసం చేస్తున్నారని, దీనికి నిరసనగా బుధవారం రాష్ట్రంలోని అన్ని సబ్‌స్టేషన్ల ఎదుట కేసీఆర్ దిష్టిబొమ్మలను దహనం చేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు. తొమ్మిదేళ్లలో విద్యుత్తు సంస్థలను రూ.60 వేల కోట్ల అప్పుల్లోకి నెట్టి, అవినీతితో వాటిని దివాళా తీయించిన ఘనత కేసీఆర్‌దని ఆరోపించారు. దీనిపై అమరవీరుల స్తూపం వద్ద చర్చకు తాను సిద్ధమని, కేసీఆర్ అండ్ కో కూడా సిద్ధంగా ఉండాలని సవాల్ చేశారు. ఉచిత విద్యుత్తు అన్నది కాంగ్రెస్ పేటెంట్ పథకమని, 24 గంటల ఉచిత విద్యుత్తు ముసుగులో రైతులను మోసం చేస్తున్న కేసీఆర్ అండ్ కోకు కాంగ్రెసను వేలెత్తి చూపించే అర్హత లేదని అన్నారు.

**అవినీతిపై ఆధారాలున్నాయి..**

ఉచిత విద్యుత్తుపై రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరిస్తూ మంత్రి కేటీఆర్ రైతుల్ని రెచ్చగొట్టే ప్రయత్నం చేస్తున్నారని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీగౌడ్ అన్నారు. 24 గంటల కరెంటు వెనుక ఎంత అవినీతి జరిగిందన్నదానిపై తమ వద్ద ఆధారాలున్నాయని తెలిపారు. మంగళవారం గాంధీభవన్‌లో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడారు. విద్యుత్తు కొనుగోళ్ల అవినీతిలో కేసీఆర్ కుటుంబం పాత్ర ఉందని, రైస్ మిల్లర్లతో కలిసి కేటీఆర్ దోపిడీకి పాల్పడ్డారని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కేసీఆర్ సర్కారు అవినీతిని వెలికి తీస్తామన్నారు. కాగా, చంద్రబాబు ప్రభుత్వంలో ఉన్నప్పుడు కేసీఆర్ ఉచిత విద్యుత్తును వ్యతిరేకించారని కిసాన్ కాంగ్రెస్ జాతీయ ఉపాధ్యక్షుడు కోదండరెడ్డి తెలిపారు. రైతులకు ఉచిత విద్యుత్తు ఇచ్చిందే కాంగ్రెస్ పార్టీ అని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేషరెడ్డి అన్నారు. కాంగ్రెస్ అంటేనే రైతులు, రైతులంటేనే కాంగ్రెస్ అని మాజీ ఎంపీ పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. దేశంలో రైతులకు అనుకూలంగా పనిచేసిన పార్టీ కాంగ్రెస్ ఒక్కటేనన్నారు. రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను వక్రీకరించి.. మంత్రులంతా ఊరకుక్కల్లా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. విద్యుత్తు కొనుగోలులో జరిగిన అవినీతిపై రేవంత్ మాట్లాడారని తెలిపారు. రైతులకు 24 గంటల విద్యుత్తు ఇవ్వడమే కాంగ్రెస్ ఎజెండా అని స్పష్టం చేశారు. పంట రుణాలు మాఫీ చేయని కేసీఆర్ సర్కారుకు రైతుల గురించి మాట్లాడే నైతికత ఎక్కడిదని టీపీసీసీ సీనియర్ ఉపాధ్యక్షుడు మల్లు రవి ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ ఉచిత విద్యుత్తుకు కట్టుబడి ఉందన్నారు. రేవంత్‌రెడ్డి అక్కడ విధానపరమైన నిర్ణయాన్ని ప్రకటించలేదని, విధానపర నిర్ణయాలు పీఏసీలో జరుగుతాయని తెలిపారు.

## మెడికల్ కాలేజీల్లో 100శాతం స్థానిక కోటా చెల్లదు

**హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన ఏపీ విద్యార్థి**


హైదరాబాద్, జూలై 11 : కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీల్లో కన్వీనర్ కోటా సీట్లు 100 శాతం తెలంగాణ విద్యార్థులకే కేటాయించడం చెల్లదంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలైంది. ఏపీలోని విజయవాడకు చెందిన పి. సాయిసిరిలోచన ఈ పిటిషన్ దాఖలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 2014 తర్వాత కొత్తగా ఏర్పాటైన మెడికల్ కాలేజీల్లో కాంపిటెంట్ అథారిటీ కోటా (కన్వీనర్ కోటా) సీట్లను వందశాతం తెలంగాణ స్థానికత కలిగిన విద్యార్థులకు కేటాయిస్తూ రాష్ట్ర ప్రభుత్వం ఈనెల 3వ తేదీన జీవో నెంబర్ 72ను విడుదల చేసింది. ఈ జీవో ద్వారా తెలంగాణ మెడికల్ అండ్ డెంటల్ కాలేజెస్ అడ్మిషన్ రూల్స్ – 2014 రూల్ 3 (2) హెచ్‌కు ప్రభుత్వం సవరణ చేసింది. ఏపీ పునర్విభజన చట్టం – 2014 పేర్కొన్న ప్రకారం పదేళ్ల వరకు ఇరు రాష్ట్రాల విద్యార్థులకు నష్టం జరగకుండా కన్వీనర్ కోటాలో 15 శాతం అన్‌రిజర్వుడు, 85 శాతం స్థానిక కోటాను అమలు చేస్తున్నారు. 15 శాతం కోటాలో ఏపీ, తెలంగాణ రెండు రాష్ట్రాల విద్యార్థులు మెరిట్ ప్రకారం పోటీ పడే అవకాశం ఉండేది. 2014 తర్వాత ఏర్పాటైన కొత్త మెడికల్ కాలేజీల్లో మాత్రం కన్వీనర్ కోటాలో 100 శాతం సీట్లు తెలంగాణ విద్యార్థులకే కేటాయించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. జీవో 72ను కొట్టేయాలని దాఖలైన పిటిషన్ మంగళవారం హైకోర్టులో విచారణకు వచ్చింది. లంచ్ మోషన్ రూపంలో వచ్చిన ఈ పిటిషన్‌పై వివరణ ఇచ్చేందుకు సమయం కావాలని రాష్ట్ర ప్రభుత్వం తరపున ఏఏజీ జె. రామచంద్రరావు కోరారు. దీంతో జస్టిస్ అభినందన్ కుమార్ షావిలి, జస్టిస్ నామవరపు రాజేశ్వర్‌రావు ధర్మాసనం ఈ పిటిషన్‌ను బుధవారానికి వాయిదా వేసింది.



## దోచుకోవడమే కేసీఆర్ నైజం: ప్రవీణ్‌కుమార్

హైదరాబాద్, జూలై 11 : కోకాపేటలో అత్యంత విలువైన 11 ఎకరాల భూమిని బీఆర్ఎస్ కార్యాలయానికి కేటాయించడం సీఎం కేసీఆర్ నియంత పాలనకు పరాకాష్ట అని బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ధ్వజమెత్తారు. బహిరంగ మార్కెట్‌లో ఆ భూమి విలువ రూ. 500 కోట్లు అయితే రహస్య జీవోను జారీ చేసి, ఎకరాను రూ.3.41 కోట్లకే కొనుగోలు చేయడం అత్యంత దుర్మార్గమని ఆయన మండిపడ్డారు. 'ఆంధ్రజ్యోతి' పత్రిక మంగళవారం సంచికలో 'కారు చౌకగా భూములా?' పేరుతో ప్రచురితమైన వార్తను ట్విటర్‌లో పంచుకుంటూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో ఉన్న విలువైన ప్రభుత్వ భూములను రహస్య జీవోలతో బినామీ కంపెనీలకు అమ్మేయడం, బ్యాంకులో తాకట్టు పెట్టడం, వేల కోట్ల ప్రజాధనాన్ని అక్రమంగా దోచుకోవడమే కేసీఆర్ నైజమని ప్రవీణ్‌కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు.

# ఉత్తరాన ఉత్పాతం!



**మూడోరోజూ వర్షబీభత్సం..**
**పొంగిన వరదలు, విరిగిన కొండచరియలు**

**సోమ, మంగళవారాల్లో ఆరు రాష్ట్రాల్లో 41 మంది మృతి**

**ఒక్క హిమాచల్ ప్రదేశ్‌లోనే 18 మంది దుర్మరణం**

**ప్రమాదకర స్థాయిలో ఉప్పొంగుతున్న యమున**

**ప్రస్తుతం 206.38 మీటర్ల ఎత్తులో నదీ ప్రవాహం**




న్యూఢిల్లీ, జూలై 11: ఉత్తరాదిన వర్షబీభత్సం కొనసాగుతోంది. వరుసగా మూడోరోజూ భారీ వర్షాల కారణంగా వరదలు పోటెత్తుతున్నాయి. కొండచరియలు విరిగిపడుతున్నాయి! పాత ఇళ్లు కూలిపోతున్నాయి. ఈ జల ప్రళయానికి సోమ, మంగళవారాల్లో హిమాచల్ ప్రదేశ్, పంజాబ్, హరియాణా, రాజస్థాన్, యూపీ, ఉత్తరాఖండ్‌లో కలిపి కనీసం 41 మంది మృతిచెందారు. ఒక్క హిమాచల్‌ప్రదేశ్‌లోనే 18 మంది చనిపోయారు. పంజాబ్, హరియాణాలో 9 మంది, రాజస్థాన్‌లో ఏడుగురు, ఉత్తరాఖండ్‌లో నలుగురు, యూపీలో ముగ్గురు మృతిచెందారు. మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలకు సాధారణ జనజీవనం అస్తవ్యస్తమైంది. వేల కోట్లలో ఆస్తి నష్టం జరిగింది. చాలా చోట్ల రైల్వే ట్రాకులు మునిగిపోయాయి. ఢిల్లీ సహా ప్రభావిత రాష్ట్రాల్లో మంగళవారం కూడా విద్యాసంస్థలు తెరుచుకోలేదు. ప్రభావిత రాష్ట్రాల్లో 39 ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సహాయక చర్యల్లో పాల్గొంటున్నాయి. రానున్న రోజుల్లో జమ్మూ కశ్మీర్, ఉత్తరాఖండ్ సహా ఉత్తరాదిలో మరింత ఉధృతితో వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ అధికారులు హెచ్చరించారు. హిమాచల్ ప్రదేశ్‌లో రెడ్, ఆరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఆ రాష్ట్రంలోని సిమ్లా, సిర్మార్, కుల్లు, మండి, కిన్నౌర్, లాహౌల్ ప్రాంతాల్లో రానున్న 24 గంటల్లో భారీ వర్షాలు కురుస్తాయని రెడ్ అలర్ట్ హెచ్చరించారు. వర్షాలు, వరదలకు ప్రత్యేకించి హిమాచల్ ప్రదేశ్ తీవ్ర ప్రభావితమవుతోంది. ఆ రాష్ట్ర వ్యాప్తంగా 12 ప్రధాన వంతెనలు దెబ్బతిన్నాయి. ఉనా జిల్లా లాల్‌సింగిలో వదరల్లో చిక్కుకుపోయిన 515 మందిని ఎన్డీఆర్ఎఫ్ సిబ్బంది ర?క్షించారు. హిమాచల్ వ్యాప్తంగా 1239 రోడ్లు మూసివేశారు. ప్రధాని మోదీ మంగళవారం హిమాచల్ సీఎం సుఖ్వీందర్ సింగ్ సుఖుకు ఫోన్ చేసి మాట్లాడారు.

ఆ రాష్ట్రాన్ని అన్ని విధాలుగా కేంద్రం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. భారీ వర్షాలు, వరదల కారణంగా హిమాచల్‌లో రూ.3వేల కోట్ల నుంచి రూ.4వేల కోట్ల దాకా నష్టం సంభవించిందని, గత 50 ఏళ్లలో రాష్ట్రంలో ఇంత పెద్ద వర్షం పడలేదని సుఖ్వీందర్ సింగ్ సుఖు పేర్కొన్నారు. ఢిల్లీలో యమునా నది అత్యంత ప్రమాదకర స్థాయిని మించి ప్రవహిస్తోంది. 206.38 మీటర్ల ఎత్తులో ఉప్పొంగుతోంది. యమునా నది 1978లో 207.49 మీటర్ల ఎత్తులో ప్రవహించింది. యమునకు 'భారీ వరద' పరంగా ఇప్పటిదాకా ఇదే రికార్డు. హత్నీకుండ్ నుంచి వరద వస్తుండటంతో బుధవారానికి యమునకు మరింత వరద పోటెత్తే అవకాశం ఉందని, 1978 నాటి రికార్డును తుడిచిపెడుతూ మరింత తీవ్రతతో ప్రవహించే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. డిల్లీలో రోడ్లపై మోకాలి లోతు వరద ప్రవహిస్తోంది. ఇళ్లు, పార్కులు, ప్రగతి మైదాన్ టన్నెల సహా అండర్‌పాసలు, మార్కెట్లు, ఆస్పత్రి ప్రాంగణాలు నీట మునిగాయి. ఇక ఢిల్లీలో గత 24 గంటల్లో 16.9 సెం.మీ వర్షపాతం నమోదైందని, 40 ఏళ్లలో ఈ స్థాయి వర్షం పడటం ఇదే తొలిసారి అని కేజ్రీవాల్ అన్నారు. పంజాబ్‌లోని ఓ ప్రైవేటు విశ్వవిద్యాలయంలో చిక్కుకుపోయిన 910 మంది విద్యార్థులు సహా 960 మందిని ఆర్మీ సిబ్బంది సురక్షిత ప్రాంతాలకు తరలించారు.

**అమర్‌నాథ్ భక్తులు ఎక్కడికక్కడే**

వర్షాలు, వరదల కారణంగా రోడ్లు, వంతెనలు తీవ్రంగా దెబ్బతినడంతో అమర్‌నాథ్ యాత్రికులు జమ్మూలో చిక్కుకుపోయారు. భగవతినగర్ బేస్ క్యాంప్ వద్ద 7వేల మంది, చందర్‌కోట్ బేస్ క్యాంప్ వద్ద 5వేల మంది ఆశ్రయం పొందుతున్నారు. జమ్మూ-కశ్మీర్ జాతీయ రహదారి మూసివేయడంతో అమర్‌నాథ్ యాత్ర మంగళవారం కూడా రద్దయింది.

# బోనాల మహోత్సవాలతో గ్రామాల్లో ఆధ్యాత్మికతతో ఆహ్లాదకర వాతావరణం

## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్



పటాన్ చెరు(వాయిస్ టుడే) పటాన్ చెరు మండలం పెదకంజర్ల గ్రామంలో అంగరంగ వైభవంగా నిర్వహించిన బోనాల మహోత్సవానికి హాజరైన నీలం మధు ముదిరాజ్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు,పోచమ్మ, దుర్గమ్మ అమ్మవార్లను నీలం మధు ముదిరాజ్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు,అనంతరం బోనాల ఉత్సవ నిర్వాహకులు ఆయన్ని ఘనంగా సత్కరించారు. గ్రామంలో అంతా ఒక చోటకు చేరి ఉత్సవాలు నిర్వహించుకోవడంతో మంచి వాతావరణం నెలకొంటుందని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ తెలిపారు. ఇలాంటి వాతావరణం నుంచే మంచి నాయకుడిని ఎన్నుకోవాలని దృక్పథం ఏర్పడుతుందని ఆయన చెప్పారు, ఎన్.ఎం.ఆర్ యువసేన ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ నియోజకవర్గంలోని గ్రామ ప్రజలకు చేరువలోనే ఉంటానని తెలిపారు. ప్రజల మనిషిగా మీరు ఆదరిస్తే మరింత ఉత్సాహంగా పనిచేసి మీకు సేవకుడిలా పనిచేస్తానని చెప్పారు. ఎన్ఎంఆర్ యువసేన మరింత బలోపేతం చేసి గ్రామ గ్రామాన సభ్యులు చేరికలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్,రమేష్,రాజు, సత్యా నారాయణ,ముత్యాలు,శ్రీనివాస్,జీ సత్యా నారాయణ,నాగభూషణం,లక్ష్మి నారాయణ, శ్రీశైలం, బాల్ రం,భాస్కర్,నరేష్,శేఖర్,నిరంజన్,రాజు,భాస్కర్, గ్రామ పెద్దలు, ప్రజలు, NMR యువసేన సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.



## పెద్దకంజర్ల బోనాల ఉత్సవాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి

పటాన్ చెరు (వాయిస్ టుడే): పటాన్చెరు మండలం పెద్దకంజర్ల గ్రామంలో సోమవారం సాయంత్రం నిర్వహించిన బోనాల పండుగ, పాల్గొని అనంతరం వార్డు సభ్యులు నరేష్ రెడ్డి ఏర్పాటు చేసిన ఫలహారం బండి ఊరేగింపు కార్యక్రమాల్లో పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారి కరుణాకటాక్షాలతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాజ్ కుమార్, ఎంపీటీసీ వెంకట్ రెడ్డి, వార్డు సభ్యులు నరేష్ రెడ్డి మరియు సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,వివిధ సంఘాల యువకులు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.



## బోనాల ఉత్సవంలో పాల్గొన్న కాట సుధా శ్రీనివాస్ గౌడ్

పటాన్చెరు (వాయిస్ టుడే) ఆషాడమాసం బోనాల పండుగ సందర్భంగా జిన్నారం మండలం ఇమామ్ నగర్, రాళ్ళకత్వ గ్రామాలలో వైభవంగా నిర్వహించిన బోనాల ఉత్సవాలలో పాల్గొని అమ్మవారిని దర్శించుకన్న లిసంగారెడ్డి జిల్లా మహిళా అధ్యక్షురాలు కాట సుధా శ్రీనివాస్ గౌడ్. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, ఎంపీపీ రవీందర్ గౌడ్, వైస్ ఎంపీపీ గంగు రమేష్, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్, ఇమామ్ నగర్ గ్రామ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, రాళ్ళకత్వ గ్రామ అధ్యక్షుడు సుధాకర్, భాస్కర్ గౌడ్, ప్రసాద్, మల్లేష్, శ్రీనివాస్, రవి, యూత్ కాంగ్రెస్ శ్రీనివాస్, బాలరాజ్ తదితరులు పాల్గొన్నారు

## పంట పొలాలుగా మారిన అమీన్పూర్ రోడ్లు రోడ్డు

### - రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి



పటాన్చెరు (వాయిస్ టుడే) పటాన్చెరువు నియోజకవర్గంలో అమీన్పూర్ మున్సిపాలిటీలో వందనపురి కాలనీలో రోడ్లు అస్తవ్యస్తం అధ్వానంగా ఉన్నాయని లిరాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యురాలు గోదావరి అంజిరెడ్డి అన్నారు. ఈ సందర్భంగా అమీన్పూర్ వందనపురి కాలనీలో తిరిగి అక్కడ ఉన్న రోడ్లను పరిశీలించి ఎంత అధ్వానంగా ఉన్నాయో తెలియజేస్తూ వరి మొక్కలను నాటడం జరిగింది. అదేవిధంగా అమీన్పూర్ మున్సిపాలిటీ అనేక కాలనీలతో పెద్ద మున్సిపాలిటీగా ఏర్పడిందని ఇక్కడ జనాభా కూడా ఎక్కువగానే ఉన్నారని రోడ్లోని చూస్తే చాలా ఘోరంగా ఉన్నాయని అన్నారు వెంటనే ప్రభుత్వం స్పందించి రోడ్లను వేయాలని భారతీయ జనతా పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఎడ్ల రమేష్, అమీన్పూర్ మున్సిపాలిటీ అధ్యక్షులు అగారెడ్డి, పాండురంగారావు,బీజేవైఎం అధ్యక్షులు ప్రవీణ్ యాదవ్, ప్రధాన కార్యదర్శి బలరాం, నాయకులు భూపాల్ రెడ్డి, మురళీధర్ రెడ్డి, రాములు యాదవ్, మల్లేష్, జైపాల్ రెడ్డి, రాంబాబు, లక్ష్మణ్ గౌడ్, నరసింహా, శంకర్, శేఖర్ గౌడ్, మహిళా మోర్చా నాయకులు బసవమ్మ, రామచంద్రపురం మహిళా అధ్యక్షురాలు పూర్ణిమ సోనీ తదితరులు పాల్గొన్నారు

## రక్తదానం చేసి తలసేమియా చిన్నారులను ఆదుకోండి

### కార్పొరేటర్ మందాడి శ్రీనివాసరావు




కూకట్ పల్లిబీ జులై 11(వాయిస్ టుడే) తలసేమియా వ్యాధితో మృతిచెందిన రాజప్ప సంవచ్చరీకం సందర్భంగా వారి కుమారులు భరత్, సుమంత్ ఆధ్వర్యంలో తలసేమియా పిల్లల కొరకు మంగళవారం రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన మందాడి శ్రీనివాసరావు పాల్గొని కార్పొరేటర్ మాట్లాడుతూ రక్త కొరతతో తలసేమియా చిన్నారులు ఇబ్బందులు పడుతున్నారని, దాతలు ముందుకొచ్చి రక్తదానం చేయాలని పిలుపునిచ్చారు. తలసిమియా బాధితులు ప్రతి 15 రోజులకోసారి రక్తం ఎక్కించుకోవలసి ఉంటుందని వారి కోసం ప్రతి ఒక్కరు రక్తదానం చేసి వారిని కాపాడాలని కోరారు. ఈ కార్యక్రమంలో 100 మంది రక్తదాతలు రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అసోసియేషన్ చైర్మన్ ఎమ్.విజయ కుమార్ చౌదరి, కమిటీ సభ్యులు జగదీష్, సురేష్,, సోమేశ్, విష్ణు, రాంబాబు, ఫణి కుమార్, జయప్రకాష్ మరియు పవన్, భరత్, సుమంత్, సంకల్ప సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

# ఒక ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ నిధులను సాధించుకోవాలంటే ముందుగా ప్రాజెక్టు ప్రతిపాదన చాలా ముఖ్యమైనది

## స్పష్టీకరించిన కేంద్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ మహమ్మద్ అస్లాం

పటాన్చెరు (వాయిస్ టుడే): ఏ విద్యా సంస్థలోని అధ్యాపకులన ఫలానా అంశంపై పరిశోధన చేపడతామని, అందుకు తగ్గ అర్హతలను చూపుతూ ప్రతిపాదనలు పంపితే, దానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని భారత శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పూర్వ సలహాదారు, బయోటెక్నాలజీ (డీబీటీ) కన్సల్టెంట్ డాక్టర్ మహమ్మద్ అస్లాం చెప్పారు. హైదరాబాద్‌లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'టీబీటీలో. పరిశోధన-అభివృద్ధికి నిధుల లభ్యత అవకాశాలు' అనే అంశంపై మంగళవారం ఆయన అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు.

ఒక పరిశోధనా ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ నిధులను సాధించుకోవాలంటే, ముందుగా ప్రాజెక్టు ప్రతిపాదన చాలా ముఖ్యమైనదని, దాని గురించి విడమరిచి చెప్పగలగాలని ఆయన స్పష్టీకరించారు. ఓ ప్రాజెక్టుకు నిధుల ప్రతిపాదన వచ్చినప్పుడు నిపుణుల కమిటీ ఆ ప్రాజెక్టు పేరు, దాని లక్ష్యాలను మాత్రమే కాకుండా సాధ్యాసాధ్యాలు, పరిశోధనాంశాన్ని ఎలా నిర్వచించారు వంటివన్నీ ముందుగా పరిశీలిస్తారని చెప్పారు. పరిశోధనలకు నిధులను సమకూర్చే ఏ ప్రభుత్వ సంస్థ అయినా ముందుగా ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తుందని, ఆ ప్రతిపాదన చేసిన వ్యక్తి ఏమి చదివారు, ఎన్ని పరిశోధనా పత్రాలను ప్రచురించాడు వంటివన్నీ పరిశీలించాకే ప్రజెంటేషన్ కోసం ఆహ్వానిస్తామన్నారు.




ప్రస్తుతం బయోటెక్నాలజీ అనేది అంతర్ విభాగ అంశంగా పరిణమించిందని, బయో ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు ఇంజనీరింగ్ విభాగాల సహకారం కూడా అవశ్యమని చెప్పారు.

-పరిశోధనా ప్రాజెక్టులను రూపొందించడానికి ఆయా విద్యా సంస్థలలో సొంత యంత్రాంగం ఉండాలని, ఆలోచనలను ప్రేరేపించే సమావేశాలను తరచుగా నిర్వహించాలని, అంతర్ విభాగ అధ్యాపకుల మధ్య చర్చలు, సూచనలు, సలహాలు తీసుకోవాలని డాక్టర్ అస్లాం సూచించారు. తొలుత, గీతం పరిశోధన-అభివృద్ధి విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ గణపతి అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేయగా, స్కూల్ ఆఫ్ సెన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ దత్తాత్రి కె.నగేష్ వందన సమర్పణతో ఈ కార్యక్రమం ముగిసింది. గీతలోని వివిధ విభాగాలకు చెందిన పరిశోధనలు చేపట్టాలనే ఆసక్తి ఉన్న అధ్యాపకులు పలువురు ఈ ముఖాముఖిలో పాల్గొని తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు.బిస్పష్టీకరించిన కేంద్ర ప్రభుత్వ పూర్వ సలహాదారు డాక్టర్ మహమ్మద్ అస్లాం

ఏ విద్యా సంస్థలోని అధ్యాపకులన ఫలానా అంశంపై పరిశోధన చేపడతామని, అందుకు తగ్గ అర్హతలను చూపుతూ ప్రతిపాదనలు పంపితే, దానికి అవసరమైన నిధులను తక్షణమే విడుదల చేయడానికి కేంద్ర ప్రభుత్వ సంస్థలు సిద్ధంగా ఉన్నాయని భారత శాస్త్ర, సాంకేతిక మంత్రిత్వ శాఖ పూర్వ సలహాదారు, బయోటెక్నాలజీ (డీబీటీ) కన్సల్టెంట్ డాక్టర్ మహమ్మద్ అస్లాం చెప్పారు. హైదరాబాద్ లోని గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలో 'టీబీటీలో. పరిశోధన-అభివృద్ధికి నిధుల లభ్యత అవకాశాలు' అనే అంశంపై మంగళవారం ఆయన అధ్యాపకులతో ముఖాముఖి నిర్వహించారు.

ఒక పరిశోధనా ప్రాజెక్టుకు కేంద్ర ప్రభుత్వ నిధులను సాధించుకోవాలంటే, ముందుగా ప్రాజెక్టు ప్రతిపాదన చాలా ముఖ్యమైనదని, దాని గురించి విడమరిచి చెప్పగలగాలని ఆయన స్పష్టీకరించారు. ఓ ప్రాజెక్టుకు నిధుల ప్రతిపాదన వచ్చినప్పుడు నిపుణుల కమిటీ ఆ ప్రాజెక్టు పేరు, దాని లక్ష్యాలను మాత్రమే కాకుండా సాధ్యాసాధ్యాలు, పరిశోధనాంశాన్ని ఎలా నిర్వచించారు వంటివన్నీ ముందుగా పరిశీలిస్తారని చెప్పారు. పరిశోధనలకు విధులను సమకూర్చే ఏ ప్రభుత్వ సంస్థ అయినా ముందుగా ఆసక్తి వ్యక్తీకరణను ఆహ్వానిస్తుందని, ఆ ప్రతిపాదన చేసిన వ్యక్తి ఏమి చదివారు, ఎన్ని పరిశోధనా పత్రాలను ప్రచురించాడు వంటివన్నీ పరిశీలించాకే ప్రజెంటేషన్ కోసం ఆహ్వానిస్తామన్నారు. ప్రస్తుతం బయోటెక్నాలజీ అనేది అంతర్ విభాగ అంశంగా పరిణమించిందని, బయో ఫిజిక్స్, కెమిస్ట్రీలతో పాటు ఇంజనీరింగ్ విభాగాల సహకారం కూడా అవశ్యమని చెప్పారు.



## తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల ఫోరం గ్రేటర్ హైదరాబాద్ నూతన కార్యవర్గం నియామకం

హైదరాబాద్: తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల ఫోరం (TPUF) గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు పోగుల నవీన్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో, తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగుల ఫోరం వ్యవస్థాపక అధ్యక్షులు, శ్రమశక్తి అవార్డు గ్రహీత పీఠం ప్రమోద్ కుమార్ ముఖ్య అతిథులుగా పాల్గొని దావులూరి ప్రసాద్ చౌదరిని TPUF గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రటరీగా, జంగంపల్లి సంతోష్‌ను ఉపాధ్యక్షులుగా, గ్రేటర్ హైదరాబాద్ సెక్రటరీలుగా సంబరం శ్రీనివాస్, బొడ్డు రామకృష్ణ, బాశెట్టి మహేష్ మహేష్ లను నియమిస్తూ నియామక పత్రాలు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రైవేట్ ఉద్యోగులకు, కార్మికులకు, పిఎఫ్, ఈఎస్ఐ, కనీస వేతనం ఉద్యోగ భద్రత కల్పనా విషయంలో సమిష్టిగా కృషి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో TPUF జనరల్ సెక్రెటరీ ఏవి ప్రమోద్, సంతోష్, సెక్రెటరీ జనరల్ మహిపాల్ రెడ్డి, నాగరాజు, యుగంధర్, ద్రోణాచార్య, సతీష్, కాశిశ్వరరావు, వినయ్, నగేష్, విష్ణు, రాజు, సతీష్, తదితరులు పాల్గొన్నారు.



## హరిబౌలి శ్రీ అక్కన్న మాదన్న మహంకాళి ఆలయంలో రుద్ర త్రిశతి హెూమము మరియు బిల్వార్చన పూజలు

హైదరాబాద్: ఆలయ కమిటీ కార్యనిర్వహక కార్యదర్శి ఎస్.పి.క్రాంతి కుమార్, ఎస్.శైలజ దంపతులు నిర్వహించారు. ఈ పూజ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు రాందేవ్ అగర్వాల్, కార్యదర్శి కె దత్తాత్రేయ, కోశాధికారి ఏ.సతీష్, ప్రతినిదులు డి.అర్.ప్రభాకర్, ఏ.విజయ్ కుమార్, స్థానిక భక్తులు పాల్గొన్నారు.ఆలయ పూజారులు రవి నారాయణ మూర్తి, గోపాల్ మహారాజ్, సుధీర్, దీపక్ పంతుల అధ్వర్యంలో ఈ పూజలు నిర్వహించడం జరిగింది.



## హిందీ ఉపాధ్యాయురాలు అనంతలక్ష్మికి నంది పురస్కారం

సామాజిక సేవలతో పాటు విద్యాభివృద్ధికి అహర్నిశలు శ్రమిస్తున్న రామన్నపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాల హిందీ ఉపాధ్యాయురాలు అనంతల సదాలక్ష్మి గారికి నంది పురస్కారం వరించింది. హైదరాబాద్ తెలంగాణ సరస్వత పరిషత్ వాళ్లు సోమవారం జరిగిన మనం ఫౌండేషన్ ఆరో వార్షికోత్సవం సందర్భంగా సినీ రంగ ప్రముఖుల చేతుల మీదుగా అనంతుల సదాలక్ష్మికి శాలువా కప్పి నంది పురస్కారంతో సత్కరించారు.

ప్రముఖ సినీ నటులు రాజేంద్ర కుమార్, దుర్గ ఎల్లమ్మ ఉపాసకురాలు ఆకుల జయశ్రీ, అదిరే అభి , సంపత్ రెడ్డి , ప్రముఖ డబ్బింగ్ ఆర్టిస్ట్ ఆర్ సి ఎం రాజు, మా అసోసియేషన్ ఈసీ మెంబర్ ఎం.ఆర్. చౌదరి వడ్లపట్ల, రాజేంద్ర రాజు కాంచనపల్లి, శ్రీలక్ష్మి ,సురేఖ, తదితర ప్రముఖుల చేతుల మీదుగా అవార్డును ప్రధానం చేశారు. తన సొంత ఖర్చులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేయడంతో పాటు పాఠశాలల విద్యార్థులతో ప్రత్యేక షార్ట్ ఫిలిం రూపొందించి విద్య ప్రగతికి బాటలు వేస్తున్న సదాలక్ష్మి మరిన్ని సేవలు అందించాలని ప్రముఖులు ఆకాంక్షించారు. తనను ఈ అవార్డుకు ఎంపిక చేసిన మనం ఫౌండేషన్ ఫౌండర్ చైర్మన్ చక్రవర్తి, జనరల్ సెక్రటరీ రచయిత అభిరామ్ లకు సదాలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు.

## బోరబండ పోలీసులు బెల్ట్ షాప్ పై దాడులు

జూబ్లీహిల్స్ జులై 11 (వాయిస్ టుడే) బోరబండ పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా నడిపిస్తున్న రెండు బెల్ట్ షాపుల పైన రైడ్ చేసి, ఇద్దరు వ్యక్తుల పైన కేసులు పెట్టిన బోరబండ పోలీసులు శ్రీరాములు నివాసము వినాయక రావు నగర్ బోరబండ లో అర్ధరాత్రి తన ఇంట్లో అక్రమంగా మందులు అమ్మడం వలన పోలీసులు 223 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ కింద కేసు నమోదు చేశారన్నారు అదేవిధంగా సరళ నివాసం బంజారా నగర్ అనే మహిళను అరెస్టు చేసి ఆమె దగ్గర 247 మద్యం వాటిలను స్వాధీనం చేసుకుని ఎక్సైజ్ యాక్ట్ కింద కేసు నమోదు చేశారని తెలిపారు.

ఘనంగా రేణుకా ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహోత్సవం

## ప్రత్యేక పూజలు నిర్వహించిన బీఆర్ఎస్ నేత గొట్టిముక్కల వెంకటేశ్వర రావు



కూకట్ పల్లి, జులై 11(వాయిస్ టుడే) ఆశాడమాసం సందర్భంగా మెట్రో కాష్ అండ్ క్యారీ ఆటో యూనియన్ వారు శ్రీశ్రీశ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి. కళ్యాణ మహో త్సవానన్ని మంగళ వారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కూకట్ పల్లి బీఆర్ఎస్ నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాబూరావు, నగేష్, గోవింద్, యాదగిరి, బస్వరాజ్, ప్రవీణ్, మన్యం గౌడ్, మహేష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## చేతులెత్తేసిన పోలీసులు.. పీఎస్‌లో హిజ్రాల రణరంగం

నల్లగొండ: మిర్యాలగూడ వన్ పోలీస్ స్టేషన్ రణరంగంగా మారింది. పోలీస్ స్టేషన్‌లోనే హిజ్రాలు రెచ్చిపోయారు. రెండు గ్రూప్‌లుగా విడిపోయి తీవ్రంగా కొట్టుకున్నారు.. ఆధిపత్య పోరులో భాగంగా ఓ వర్గం హిజ్రాలు పోలీసులను ఆశ్రయించారు. అయితే ఈ విషయం తెలుసుకున్న మరో వర్గం స్టేషన్‌కు చేరుకుంది. రెండు వర్గాలు ఎదురెదురు పడటంతో తీవ్ర వాగ్వివాదం జరిగింది. పోలీస్ స్టేషన్‌లోనే రెండు వర్గాలు కొట్టుకున్నాయి. రాళ్లతో దాడి చేసుకోవడంతో పరిస్థితి అదుపు తప్పింది. ఏం చేయాలో అర్థంకాక పోలీసులు చేతులెత్తేశారు. దీంతో పీఎస్ వద్ద ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. హాజ్రాలు తన్నుకున్న వీడియోలు నెట్టింట్లో వైరల్‌గా మారాయి..




## దొంగ అరెస్ట్ 12. 11.000 లక్షలు స్వాధీనం..!

పెద్దపల్లి జిల్లా జూలై 11 (వాయిస్ టుడే న్యూస్) తాళం వేసి ఉన్న ఇండ్లలో చొరీలకు పాల్పడుతున్న వ్యక్తిని సుల్తానాబాద్ సర్కిల్ పోలీసులు అరెస్ట్ చేశారు. 12.11లక్షల రూపాయల నగదు,102 గ్రాముల బంగారం,945 గ్రాముల వెండి స్వాధీనం చేసుకున్నారు.మంగళవారం పెద్దపల్లి డీసీపీ కార్యాలయంలో రామగుండం పోలీస్ కమీషనర్ రెమా రాజేశ్వరి నిందుతుని వివరాలను వెల్లడించారు.పెద్దపల్లి జిల్లా కాల్వ శ్రీరాంపూర్ కు చెందిన జట్పుట్. పవన్ జల్సాలకు అలవాటు పడి తాళం వేసిన ఇండ్లను ఎంచుకొని దొంగతనాలు పాల్పడుతుండేవాడు, ఇతని పై ఎనిమిది దొంగతనాల కేసులు ఉన్నాయి గతంలో 2022 లొ మైనర్ బాలికను ప్రేమ పేరుతో కిడ్నాప్ చేసిన విషయంలో చెన్నూరు బెల్లం పల్లి టూ టౌన్ పోలీస్ స్టేషన్లో కేసులు నమోదు కావడంతో పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు పంపించారన్నారు.ఈ కార్యక్రమంలో డీసీపీ వైభవ్ గైక్వాడ్,ఎసీపీ ఎడ్ల మహేష్, సీఐ లు పాల్గొన్నారు.

## రెవంత్ రెడ్డి దిష్టి బోమ్మ దహనం...!

గోదావరిఖని, జూలై 11 (వాయిస్ టుడే న్యూస్) రాష్ట్రంలో ఉచిత విద్యుత్ అవసరం లేదని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ ఆదేశాల మేరకు మంగళవారం ప్రధాన చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ పాముకుంట్ల భాస్కర్ బి.ఆర్.ఎస్ పార్టీ అధికార ప్రతినిధి తోడేటి శంకర్ గౌడ్ మాట్లాడుతూ.. 14 సంవత్సరాలు కొట్లాడి పోరాడి తెచ్చుకున్న తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ నేతృత్వంలో ఎన్నో సంక్షేమ పథకాలు అమలు అవుతున్నాయని అన్నారు. రైతే రాజుగా భావించిన కెసిఆర్ ప్రభుత్వంలో అన్నదాతకు అండగా నిలవాలని.. ఉచితంగా 24 గంటల పాటు విద్యుత్న సరఫరా చేస్తుంటే, కేవలం మూడు గంటల విద్యుత్తు సరిపోతుందని తెలంగాణ కాంగ్రెస్ అధ్యక్షులు రేవంత్ రెడ్డి అనడం రైతన్నలపై ఆయనకున్న మమకారం అర్థమవుతుందని అన్నారు. కాంగ్రెస్ పార్టీ రైతు వ్యతిరేక ఆలోచన విధానాలకు నిదర్శనంగా.. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు నిలుస్తాయని అన్నారు. తెలంగాణ రైతాంగ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు దొంత శ్రీనివాస్,కల్వచర్ల కృష్ణవేణి, జనగామ కవిత సరోజిని బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు నారాయణ దాసు మారుతి, జే.వీ రాజు, జావిద్ పాషా,దీటి బాలరాజు కలువల సంజీవ్, పిల్లి రమేష్, అచ్చ వేణు, అదర్ సండే సమ్మారావు, బెండే నాగభూషణ్ గౌడ్, దాసరి శ్రీనివాస్, జడ్సన్ రాజ్, , నీరటి శ్రీనివాస్, తోకల రమేష్,ముద్దసాని సంధ్యారెడ్డి, కొర్రి ఓదెలు, ముల్కల గోవర్ధన్, కోడి రామకృష్ణ, దొమ్మేటి వాసు, ఈదునూరి శ్రీకాంత్, పర్లపల్లి బాబు, పట్ల మధు, మేకల అబ్బాస్, ఇరుగురాల శ్రావణ్, చింటూ, మహేందర్, చిట్టవేణి వేణు, ఆర్ముల్లా మునీందర్, పిడుగు కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## అభివృద్ధి పనులలో నాణ్యత ప్రమాణాలను పాటించాలి

### బాలానగర్ డివిజన్ కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి.

బాలానగర్, జులై 11(వాయిస్ టుడే) కూకట్ పల్లి సర్కిల్ బాలానగర్ డివిజన్ పరిధిలోని వినాయక్ నగర్ ప్రధాన రహదారిలో జరుగుతున్న నూతన విడిసీసీ రోడ్డు పనులను మంగళవారం స్థానిక కార్పొరేటర్ ఆవుల రవీందర్ రెడ్డి పర్యవేక్షించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ విడిసీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత ప్రమాణాలను పాటిస్తూ రాబోవు కాలంలో కాలనీ వాసులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా లెవెల్స్ సరి చూసుకుంటూ, వీలైనంత త్వరగా పనులను పూర్తి చేయాలని కాంట్రాక్టర్ కు సూచించారు. అభివృద్ధి ధ్యేయంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. బాలానగర్ డివిజన్ అభివృద్ధి కొరకు కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసిన మంత్రి కేటీఆర్కి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మందడి సుధాకర్ రెడ్డి, నాయకులు ముత్యాల మురళీధర్, కాలనీ అధ్యక్షులు సిద్దిరాములు, అసోసియేషన్ సభ్యులు భీంరావు, శ్రీనివాస రావు, మహేష్ మరియు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారికీ పట్టాలు ఇవ్వాలి

### – బివిఎల్ఎఫ్, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే,అభ్యర్థి, ఎస్ సిద్దిరాములు




కామారెడ్డి పట్టణం, జూలై 11 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా కేంద్రంలో పూలే అంబేద్కర్ కాలనీలో ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారికి రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 58,59, జీవో ప్రకారం, పట్టాలు ఇవ్వాలినీ కామారెడ్డి ఆర్డీవో కార్యాలయం ముందు బి ఎల్ పి,పార్టీ ఆద్వర్యంలో దర్నా నిర్వహించి ఆర్డీవోకు వినతి పత్రం అందజేశారు. అనంతరం బహుజన లెఫ్ట్ పార్టీ బి ఎల్ పి రాష్ట్ర ఉపాధ్యక్షులు,బివిఎల్ఎఫ్, కామారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఎమ్మెల్యే,అభ్యర్థి, ఎస్ సిద్దిరాములు మాట్లాడుతూ.. కామారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ఇండ్లు లేని నిరుపేదలకు డబ్బుల్ బెడ్ రూమ్ లు ఇవ్వకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తుందనీ, డబ్బుల్ బెడ్ రూమ్ లో పేరు లేకపోవడంతో ఇండ్ల కిరాయి కరంట్ బిల్ లు కట్టలేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. కామారెడ్డి పట్టణం లో పూలే అంబేద్కర్ కాలనీ లో గత అనేక సంవత్సరాల నుండి ప్రభుత్వం స్థలంలో గుడిసెలు వేసుకొని ఉంటున్న నిరుపేదల ప్రజలకు ప్రభుత్వమే చొర్వ తీస్కొని అర్హులైన వారికీ ప్రభుత్వ స్థలంలో గుడిసెలు వేసుకున్న వారికీ పట్టాలు జీవో నెంబర్ 58.59.ప్రకారం పట్టాలు ఇవ్వాలని కామారెడ్డి కార్యాలయం ముందు దర్నా చేసి ఆర్డీవోకు వినతిపత్రం అందజేయడం జరిగిందన్నారు. ఇంటి నిర్మాణంకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వం నుండి 10,లక్షలు,రాష్ట్ర ప్రభుత్వం నుండి 5 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పూలే అంబేద్కర్ కాలనీ లో కరెంటు, సమస్య, తాగు నీటి సౌకర్యం కల్పించాలని కోరుతున్నారు, దినికి ఆర్డీవో సానుకూలంగా స్పందించారన్నారు. ఈ బి ఎల్ పి,పార్టీ రాష్ట్ర నాయకులు, యం,ఆంజనేయులు, కామారెడ్డి జిల్లా నాయకులు, వడ్ల సాయి కృష్ణ, గంగా మణి, లక్ష్మి,మాల,రాద,స్వప్న, గంగాధర్,నాంపల్లి, ప్రసాద్, పూలే అంబేద్కర్ కాలనీ అధ్యక్షురాలు, శ్యామల, సైనాజ్, మురళి, ఉసేన్ మీయ, చంద్రకళ, స్వరూప, లావణ్య, శీరిష, విజయ ,రాజామణీ,ముత్తాజ్,సంగీత,సుల్తానా,రేస్మా, పాల్గొన్నారు.

## పంచాయతీ పార్ట్ టైం కంటింజెంట్ స్కుల్ స్విపర్స్ చేస్తున్న సమ్మె కు మద్దతు తెలిపిన బి ఎల్ పి



కామారెడ్డి పట్టణం, జులై 11 (వాయిస్ టుడే) తెలంగాణ పంచాయతీ పార్ట్ టైం కంటింజెంట్ స్కుల్ స్విపర్స్ చేస్తున్న సమ్మె కు మద్దతు గా బి ఎల్ పి పార్టీ రాష్ట్ర నాయకులు, బిఎల్ఎఫ్ కామారెడ్డి నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఎస్.సిద్దిరాములు మద్దతు తెలపారు.ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ లో స్కూల్స్ లో స్విపర్స్ అడుగుతున్న డిమాండ్ లు న్యాయమైనవి అని వారికి కనీస వేతనం 26,000/- ఇవ్వాలని, ఈ ఎస్ ఐ, పి ఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. జెడ్ పి హెచ్ ఎస్, యుపిఎస్, పిఎస్ పాఠశాల లో పనిచేస్తున్న స్విపర్స్ నీ రెగ్యులరైజ్ చేయాలి అని లేనిపక్షం లో బిఎల్ఎఫ్, బి ఎల్ పి, బి ఎల్ టి యు, తెలంగాణ రాష్ట్ర కమిటి ఎల్లవేళలా అందుబాటులో ఉంటుంది అని అన్నారు.ఈ కార్యక్రమం లో తెలంగాణ పంచాయతీ పార్ట్ టైం కంటెజెంట్ స్కుల్ స్విపర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బాలయ్య,రాములు,ప్రేమిళ,గంగరమ్, బి ఎల్ పి పార్టీ రాష్ట్ర నాయకుడు ఆంజనేయులు, బిఎల్‌పిపార్టీ కామారెడ్డి జిల్లా నాయకులు వడ్ల సాయికృష్ణ, గంగమణీ, స్వప్న,మాల,శ్యామల,కిస్టమ్మ,నాంపల్లి , ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



## తీవ్ర సమస్యలతో దేమే ప్రభుత్వ జిల్లా పరిషత్ హై స్కూల్

కామారెడ్డి/ఎల్లారెడ్డి, జూలై 11 (వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డి నియోజకవర్గం తాడ్వాయి మండలంలోని దేమే కన్కల్ గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ పాఠశాల లో ఊరికి వెళ్లి తిరిగి ఇంటికి వస్తే ఇల్లంతా దుమ్ముదులి చెత్తతో నిండిపోతుండడం చూస్తాం బడులు నెల రోజులు మూతబడి ఉన్నాయి గతంలో ఆన్లైన్ క్లాసెస్ పిల్లలు ఉపాధ్యాయులు బడుల వైపు చూడలేదు ఇక బడుల్లో అధికారుల నిర్లక్ష్యంతో ఎలా తయారయ్యాయో కొత్తగా చెప్పక్కర్లేదు అయితే ఈ సమస్యలను ఉపాధ్యాయులను వేధిస్తున్నాయని చెప్పాలి ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం విద్యా సంవత్సరంలో పాఠశాల పున ప్రారంభం దశల్లోనే పాఠశాలల్లో పలు సమస్యల్లో తాడ్వాయి మండల్ దేమే గ్రామంలో ఉన్న జిల్లా పరిషత్ హై స్కూల్ లో స్కూల్ వెనుక పిచ్చి మొక్కలు చెట్లు విపరీతంగా పెరిగాయి వర్షాకాలం కాబట్టి విష పురుగులు తిరిగే అవకాశం ఉంది కాబట్టి గ్రామంలో పాఠశాల సమస్యలు పరిష్కరించాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు పాఠశాలలు పిచ్చి మొక్కలు చెట్టుకొమ్మలు కిటికీలోనుంచి వస్తున్నాయని విద్యార్థులు వాపోతున్నారు ఒక్కరిద్దరు మాత్రమే పరిశుద్ధ కార్మికులు ఉండడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని విద్యార్థులు తల్లిదండ్రులు ఆరోపించారు విద్యార్థులు తల్లిదండ్రులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం మన ఊరు మనబడి కార్యక్రమం చేపట్టిన గాని ఎలాంటి స్పందన లేదు ఇకనైనా స్పందించి విద్యార్థులు ప్రమాద బారిన పడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఎంఈఓ మరియు ఉన్నంత అధికారులు స్పందించి పాఠశాలలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని విద్యార్థి తల్లిదండ్రులు కోరుకుంటున్నారు.

# రైతు పక్షపాతి సీఎం కేసీఆర్

## మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్



కామారెడ్డి/ బీబీపేట్,జూలై 11 (వాయిస్ టుడే) : బీబీపేట్ మండలంలోని అన్ని గ్రామాల రైతులు నూతనంగా పట్టా పాస్ బుక్ పొందిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలని రైతు బీమా తో రైతు కుటుంబాలకు ధీమా అవుతుందని బీబీపేట్ మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజ్ అన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం చేయని రైతు బీమా పథకాన్ని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో అమలు చేస్తుందని 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాలలోపు వయసు గల రైతులు అర్హులని 2023 -2024 సంవత్సరంకు గాను బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు అంకన్నగారి నాగరాజు గౌడ్ తెలియజేశారు దేశంలోనే రైతులకు రైతు బీమా కల్పిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ రాష్ట్రమని మరణించిన రైతు కుటుంబానికి 5 లక్షల రూపాయలు బీమా ఇవ్వడం గొప్ప చారిత్రాత్మక నిర్ణయం అని మండల రైతుబంధు సమితి అధ్యక్షుడు నాగరాజ్ గౌడ్ అన్నారు ఒక్క గుంట నుంచి ఎన్ని ఎకరాలు ఉన్న రైతుకైనా ప్రమాదవశాత్తు కానీ ఏ ఇతర కారణాల వల్ల మరణించిన రైతు కుటుంబాలు ఆగం కావద్దని వారిని ఆర్థికంగా ఆదుకునే ఉద్దేశంతో వారి కుటుంబ సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ గొప్ప ఆలోచనే రైతు బీమా పథకమని అన్నదాతల శ్రేయస్సు కోసం రాష్ట్ర సర్కార్ అనేక పథకాలను అమలు చేస్తున్నదని సాగు మొదలు పంట చేతికొచ్చాక ధాన్యాన్ని కొనుగోలు చేసే వరకు వెన్నుదన్నుగా నిలుస్తుందన్నారు మండలంలో 2018లో 25 కుటుంబాలకు, 2019లో 20 కుటుంబాలకు, 2020లో 47 కుటుంబాలకు, 2021 లో 32 కుటుంబాలకు, 2022లో 25 కుటుంబాలకు మొత్తం149 మందికి 7కోట్ల 45లక్షల రూపాయలు అందించిన ఘనత తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి కేసీఆర్ కు దక్కుతుందన్నారు బీబీపేట్ మండలంలో ఇప్పటికే రైతు భీమా పథకంలో 6187 రైతులు నమోదయి ఉన్నారని వారందరికీ యధావిధిగా భీమా రెన్యువల్ అవుతుందన్నారు జూన్ 18 లోపు 671 మంది రైతులు కొత్తగా పట్టా పాస్ బుక్ పొందారని వారందరూ ఆగష్టు 5 వ తేదీ లోపు రైతు బీమా కు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ వ్యవసాయ శాఖ అధికారులను నిరంతరం క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలు అందుబాటులో ఉంటూ మరణించిన రైతు భీమా ధ్రువపత్రాలు పూర్తిచేసి బాధిత కుటుంబాలకు సకాలంలో బీమా సొమ్ము అందేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారని అన్నారు బీమా దరఖాస్తు ఫారం నింపి దానితోపాటు రైతు నూతనంగా వచ్చిన పట్టా పాస్ బుక్,ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు ఒకవేళ నామిని 18 సంవత్సరాలకు తక్కువగా ఉన్నచో అపాయింట్ ఆధార్ కార్డు ఆయా ధృవపత్రాలు జిరాక్స్ లు, బీమా ఫారం తో ఆగష్టు 5 తేదీ లోపు జతచేసి ఆయా క్లస్టర్ పరిధిలోని సంబంధిత ఏఈఓ లకు అందించాలని తెలిపారు.

## బాలానగర్ రాజుకాలనీలో గడపగడపకూ బీజేపీ భరోసా యాత్ర

### బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు



కూకట్ పల్లి, జులై 11(వాయిస్ టుడే) ఇంటింటికి బిజెపి భరోసా యాత్ర 39'వ రోజు బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వరరావు బాలానగర్ డివిజన్ పరిధిలోని రాజు కాలనీ, దాసరి బస్తీలో పాదయాత్రను మంగళవారం ప్రారంభించారు. రాజు కాలనీలోని మీసేవ సమీపంలోని హనుమాన్ దేవాలయం వరకు బరోసాయత్రా కొనసాగించారు. గడపగడపకు నరేంద్ర మోడీ తొమ్మిది సంవత్సరాల సేవా సుపరిపాలనలో ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాల కరపత్రాలను ప్రజలకు అందజేస్తూ పథకాల గురించి వివరించారు. అదేవిధంగా స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుంటూ పోలింగ్ బూత్ నంబర్ 34, 36%డ% 37 లో బరోసా యాత్ర లో శక్తి కేంద్రం ఇంచార్జ్ రాజేందర్ తో కలిసి స్థానిక కార్యకర్తలు మరియు ప్రజల సహకారంతో విజయవంతంగా ముందుకు కొనసాగిస్తున్నారు. ఇక్కడ ప్రజలు వారి బస్సుల్లో ఉన్నటువంటి రోడ్లు సరిగ్గా లేక, అస్తవ్యస్తంగా డ్రైనేజీ నిర్వాణ సరిగ్గా లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆయన దృష్టికి తీసుకు వచ్చారు. అనంతరం రాజేశ్వరరావు మాట్లాడుతూ మీరు ఎదుర్కొంటున్నటువంటి సమస్యను ఖచ్చితంగా అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంటెస్టెడ్ కార్పొరేటర్ నర్సిరెడ్డి, జిల్లా మాజీ కార్యదర్శి సురేందర్ రెడ్డి, జిల్లా ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి కొత్తూరు రమేష్, మహిళా మోర్చా అసెంబ్లీ కన్వీనర్ కల్పన, బీజేవైఎం కార్యవర్గ సభ్యులు మధు, డివిజన్ ప్రధాన కార్యదర్శులు ఏ.లక్ష్మణ్ , డి.వెంకట శేనారెడ్డి , మహిళా మోర్చా అధ్యక్షురాలు శివరంజని, ఓబీసీ మోర్చ అధ్యక్షులు రాజేంద్ర ప్రసాద్ గౌడ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు ఎడ్ల అనిల్ కుమార్, ఎస్టీ మోర్చా అధ్యక్షులు కోట్ల నాయక్, బీజేవైఎం నాయకులు పద్మారావు, సీనియర్ నాయకులు అశోక్, ఇంద్రసేన, బీజేవైఎం సమంత్ గౌడ్, సందీప్ డివిజన్ లోని నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఉపాధి మార్గాలను ఎంచుకోవాలి

### ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

కూకట్ పల్లి, జులై 11(వాయిస్ టుడే) ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మంగళ వారం మూసాపెట్ లో ఖార్డ్ స్వచ్ఛంద సంస్థ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన టైలరింగ్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాట్లాడుతూ కూకట్ పల్లి నియోజకవ ర్గంలో నిరుపేదలకు తమవంతు సహాయం చేయాలనే ఉద్దేశ్యంతో ఖార్డ్ సంస్థ వారు ఎంతో కృషి చేస్తున్నారన్నారు. నిరుపేదలకు నిత్యావసరాలు అందించేడమే కాకుండా వారు ఆర్దికంగా ఉన్నతి సాధించాలనే ఉద్దేశ్యంతో ఖార్డ్ సంస్థ అధినేత సుమన్ తో చర్చించి నియోజకవర్గం లోని అన్ని ప్రాంతాల్లోని మహిళలకు ఈ విధంగా ట్రైనింగ్ ఇవ్వడానికి ప్రణాళికలు సిద్దం చేశామని తెలిపారు. అంతే కాకుండా ట్రైనింగ్ పూర్తయ్యాక తన సొంత నిధులతో మరియు ఖార్డ్ సంస్థతో కలిసి మహిళలకు కుట్టు మిషన్ లను పంపిణీ చేయడమే కాకుండా వారికి ఉపాధి మార్గాలు చూపించే బాధ్యత తమనని అన్నారు. అలాగే కూకట్ పల్లి నియోజకవర్గంలో తన సొంత నిధులు రూ. 44 లక్షల నిధులతో ఏర్పాటు చేసిన అంబులెన్స్ లను ఆపదలో ఉన్న వారు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. భవిష్యత్తులో ఖార్డు సంస్థ ద్వారా మరిన్ని సేవా కార్యక్రమాలు చేయడానికి ముందుకు వెళతామన్నారు. ఈ కార్యక్రమంలో ఖార్డ్ సంస్థ చైర్మన్ సుమన్, మూసాపేట్ డివిజన్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీ

వరంగల్ (వాయిస్ టుడే) జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం -వరంగల్ ప్రపంచ జనాభా దినోత్సవం ర్యాలీని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే వెంకటరమణ జనాభా దినోత్సవ ర్యాలీని ఎంజీఎం నుండి ప్రారంభించడం జరిగినది. ర్యాలీ అనంతరము ఐ.ఎం.ఏ.హాల్ వరంగల్ నందు ప్రపంచ జనాభా దినోత్సవం వేడుకలు జరుపుకోవడం జరిగినది. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కాజీపేట వెంకట్రమణ మాట్లాడుతూ ఈ సంవత్సరము థీమ్ స్వాతంత్ర అమృత్ మహోత్సవాల సందర్భంగా మనము ప్రతిజ్ఞ చేద్దాము కుటుంబ నియంత్రణను సంతోషకరమైన ఎంపికగా మారుద్దాం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులద్వారా జనాభా నియంత్రించవచ్చని పేర్కొంటూ నేటికీ ప్రపంచ జనాభా 800 కోట్లు కాగా మన దేశ జనాభా ఇప్పుడు చైనా ను మించి మొదటి స్థానంలో మన భారతదేశం చేరుకున్నది. నూతన దంపతులు తాత్కాలిక పద్ధతులను పాటించాలని , ఒక్కరు హద్దు -ఇద్దరు ముద్దు అనే నినాదంతో ప్రజలు ముందుకు వెళ్లాలని అధిక జనాభా వల్ల వచ్చే అనర్థాల గురించి వివరించడం జరిగింది వైద్య సిబ్బంది ప్రజలకు కుటుంబ నియంత్రణ తాత్కాలిక పద్ధతులు మరియు శాశ్వత పద్ధతుల పైన అవగాహన కల్పించి నాణ్యమైన వైద్య సేవలు అందించాలని తెలిపినారు.ముఖ్యంగా గర్భిణీ స్త్రీలకు పిల్లలకు వ్యాధినిరోక టీకాలను 100% లబ్ధిదారులకు అందించాలని



మాతా శిశు మరణాలు లేకుండా ప్రజలకు అందించే ఆరోగ్య సంక్షేమ పథకాలను ప్రజలకు అందే విధంగా చూడాలని తద్వారా ప్రజలకు భరోసా కల్పించవచ్చని తెలిపారు. అనంతరం ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్.రాకేష్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఆరోగ్య కేంద్రాల్లో వైద్యాధికారులు ప్రజలకు మరింత పటిష్టమైన ఆరోగ్య సేవలు అందించాలని తద్వారా ప్రజల జీవన పరిమాణాన్ని పెంచవచ్చని తెలిపారు. అనంతరం జనాభా వి నియంత్రణ కార్యక్రమంలో ఉత్తమ సేవలందించిన ఉద్యోగులకు ప్రశంస పత్రాలతో పాటు మేమంటూ శాలువాతో డి.ఎం.అండ్.హెచ్.ఓ.చేతుల మీదుగా సత్కరించడం జరిగింది. ఒక అమ్మాయి తో కుటుంబా నియంత్రణ ఆపరేషన్ చేయించుకున్న ఒక సంవత్సరం అంతకంటే ఎక్కువగా కాలం తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతిలో అవలంబించిన దంపతులకు లక్కీ డిప్ ద్వారా ఎంపికైన శ్రీ కోట నిరంజన్ రెడ్డి మరియు శ్రీమతి గుగులోత్ శ్రీలత ఒక్కొక్కరికి అవార్డు రూపాయలు 1000/- డి.ఎం.అండ్.హెచ్.ఓ. చేతుల మీదుగా అందజేయడం జరిగింది.ఉత్తమ ఉద్యోగులు గా ఎంపికైన వారి వివరాలు: ఉత్తమ ఎన్. ఎస్. వి. సర్జన్ గా డాక్టర్ ఏన్. గోపాలరావు డిప్యూటీ డిఎంహెచ్ఓ మరియు సూపర్వైజర్ వరలక్ష్మి స్టాఫ్ నర్స్ రజిత , ఫ్యామిలీ ప్లానింగ్ సూపర్వైజర్ ఎండి మసూద్ ఆరోగ్య కార్యకర్త లలిత ఆశా కార్యకర్త సులోచన లకు అందించడం జరిగినది. ఈ కార్యక్రమంలో అడిషనల్ డీఎంహెచ్వో డాక్టర్ సుధర్ సింగ్ డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ ప్రకాష్ , ప్రోగ్రాం అధికారీ డాక్టర్ మధుసూదన్ , ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ రాకేష్ , పల్లె దవఖాన డాక్టర్లు , డిప్యూటీ డెమోలు నవీన్ , రాజ్ కుమార్ , స్టాటిస్టికల్ ఆఫీసర్ విజయలక్ష్మి , సి ఓ కొర్నాల్ , సదానందం , ప్రసాద్ , రామా రాజేష్ ఖన్నా , వివిధ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల మెడికల్ ఆఫీసర్ మరియు ఆరోగ్య సిబ్బంది మరియు ఎంజీఎం నర్సింగ్ కాలేజ్ సిబ్బంది నర్సింగ్ విద్యార్థులు , ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు..




## మా కష్టాలు రాష్ట్ర ప్రభుత్వం గమనిచడంలేదు

### గ్రామపంచాయతీ కార్మికులు

వేములవాడ: వేములవాడ పట్టణంలోని అంభేదకర్ చౌరస్తాలో వేములవాడ అర్బన్ రూరల్ గ్రామపంచాయతీ కర్మికులు అంభేద్కర్‌కు పులమాల వేచి వినతి పత్రాన్ని అందజేశారు. మా కష్టాలు రాష్ట్ర ప్రభుత్వం గమనిచడంలేదని మేము కరోనా కాలంలోకూడా పారిశుధ్యం పనులు చేసి ప్రజలను కాపాడం అని అందులో బాగమంది చనిపోయారని అయిన మాకు న్యాయం అయిన వేతనం ఇవ్వడము లేదని మేము ఎన్నోసార్లు రాష్ట్ర ప్రభుత్వం కు మొరపెట్టుకున్న మాకు న్యాయం జరగనందున .మేము గత వారం రోజులుగా సమ్మెకు దిగము అని మాడిమాండ్లు 1. 51జీవో రద్దుచేయాలి . 2. మల్టీ పరర్పస్ పనివిధానం ఎత్తివేయాలి. 3.19500రూపాయలు జితమివ్వాలి 4 .10 లక్షల భీమా కల్పించాలి. 5.10లక్షల ఆరోగ్యాభిమాకల్పించాలి .6 .పీఎఫ్ పింఛన్ ఉద్యోగ భద్రత కల్పించాలి. 7.కారోబార్ లను అసిస్టెంట్ సెక్రటరీగాపదోన్నతి ఇవ్వాలి . కరోనా నుండి ఎవ్వరైతే గ్రామపంచాయతీ కార్మికులుగా పనిచేసారో వారిని పర్మనెంట్ చెయ్యాలి అనివారు డిమెండ్ చేశారు ఇట్టి కార్యక్రమంలో సి ఐ టి యు రాజన్నాసిరిసిల్ల జిల్లా అనిల్ రేణుక అంజలి గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొన్నారు

## సొంత నిధులతో సిసి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ



మక్తల్ జులై 11 (వాయిస్ టుడే): మక్తల్ మండల కేంద్రంలోని 16వ వార్డులు మంగళవారం ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డి 30 లక్షల సొంత నిధులతో సీసీ రోడ్డు నిర్మాణానికి పూజ చేసి పనులు ప్రారంభించారు నియోజవర్గాని అభివృద్ధి చేయాలనే ఆకాంక్షతో ఈ సీసీ రోడ్డు నిర్మాణానికి కునుకున్నట్లు తెలిపారు గ్రామాలలో ప్రజల సమస్యలు లేకుండా చూడాలనుకుంటున్నానని తెలిపారు

## గ్రామ పంచాయతీ కార్మికులకు జీతాలు పెంచాలని అంబేడ్కర్ విగ్రహానికి వినతి

కరీంనగర్ టౌన్, జూలై 11( వాయిస్ టుడే): గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మె 6వ రోజుకు చేరుకుంది. అంబేద్కర్ స్టేడియంలో గల డా. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు.సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ప్రభుత్వం నుండి సానుకూల నిర్ణయం రాకుండా కిందిస్థాయి ఉద్యోగులతో బెదిరింపులకు గురి చేస్తున్నారు.గ్రామ పంచాయతీ కార్మికులు ఎక్కువ మంది దళితులు,అణగారిన వర్గాలకు చెందిన వారు.భారత రాజ్యాంగంలో కార్మికులకు సమ్మె చేసే హక్కు,జీతాలు, ఉద్యోగ భద్రత,సామజిక భద్రత కల్పించాలని పొందుపర్చిన అంశాలను ప్రభుత్వం మర్చిపోయింది.కార్మికుల సమ్మె డిమాండ్స్ పై రాష్ట్ర ప్రభుత్వ సానుకూల దృక్పథంతో చర్చలు జరిపి సమస్యలు పరిష్కారం చేయాలని కోరారు.దళిత బంధువుగా గొప్పలు చెప్పుకునే ముఖ్యమంత్రి వెంటనే పరిష్కారం చేయాలి,లేనిచో రోజు రోజుకూ సమ్మె ఉదృతం చేస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు ఎదెల్లి సంపత్, మండల అధ్యక్షులు కూర అంజి రెడ్డి,నాయకులు కంపల్లి శంకర్, కార్మికులు పాల్గొన్నారు.

# తెలంగాణలో రెండో నగరంగా కరీంనగర్

### శివారు కాలనీల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

### 1.90 లక్షల తో అభివృద్ధి పనులకు మంత్రి గంగుల ,భూమి పూజ

కరీంనగర్ టౌన్, జూలై 11( వాయిస్ టుడే): కరీంనగర్ అభివృద్ధి ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రివర్యులు గంగుల కమలాకర్ పేర్కొన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ 18వ డివిజన్ రేకుర్తి వెంకటేశ్వర కాలనీలో 1 కోటి 90 లక్షలతో పలు అభివృద్ధి పనులకు నగర మేయర్ యాదగిరి సునీల్ రావు తో కలిసి బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ భూమి పూజ చేశారు. డివిజన్ అభివృద్ధి కి నిధులు కేటాయించిన మంత్రికి డివిజన్ వాసులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్బంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ తెలంగాణలో కరీంనగర్ ను రాష్ట్రంలో రెండో నగరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామన్నారు. నగరపాలక సంస్థ లో విలీనం అయిన డివిజన్ ల అభివృద్ధి కి కృషి చేస్తుందని వెల్లడించారు.రేకుర్తి గ్రామ పంచాయితీగా వున్నప్పుడు అభివృద్ధికి నోచుకోలేదని. రేకుర్తి 18,19 డివిజన్ల అభివృద్ధి కి అత్యధికంగా నిధులు కేటాయించామని అన్నారు.పనులు పురోగతి లో ఉన్నాయని అన్నారు. ప్రారంభించిన పనులన్నీ నెల రోజుల్లో పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తేవాల్లన్నారు.కరీంనగర్ అభివృద్ధి కి ప్రజలు సహకరించాలని అన్నారు.ఈ కార్యక్రమంలోకార్పొరేటర్లుసుధ గుని మాధవి కృష్ణ గౌడ్ ఏదుల్ల రాజశేఖర్ కార్పొరేటర్లు, వి.రాజేందర్ రావు,భూమా గౌడ్, జంగిలి సాగర్ దీండిగాల మహేష్ , గుగ్గిళ్ల శ్రీనివాస్, తుల బాలయ్య బారసా నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీద్, నరేష్ పాల్గొన్నారు






## బండి సంజయ్ జన్మదిన సందర్భంగా విద్యార్థులకు నోట్ బుక్కులు భోజన ప్లేట్లు, పెన్నులు పంపిణీ

కరీంనగర్, జూలై 11 (వాయిస్ టుడే): కరీంనగర్ రూరల్ మండలం బొమ్మకల్ గ్రామంలో ప్రియదర్శిని కాలనీ మండల ప్రాథమిక పాఠశాల లో బండి సంజయ్ జన్మదిన%శీ% పురస్కరించుకొని జిల్లా బీజేవైఎం కార్యవర్గ సభ్యులు దేవరకొండ అజయ్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తలపెల్లి శ్రీనివాస్ గౌడ్ మరియు కరీంనగర్ రూరల్ బిజెపి మండల అధ్యక్షులు మాడిశెట్టి సంతోష్ కుమార్ పాల్గొని నోట్ బుక్కులు భోజన ప్లేట్లు, పెన్నులు మరియు స్వీట్స్ 50 మంది విద్యార్థులకు పంపిణీ చేశారు. తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సంజయ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని మరెన్నో ఉన్నత పదవులు అలంకరించాలని ప్రజలకు సేవ చేయాలని ఆ భగవంతుని వేడుకుంటున్నాం. ఈ కార్యక్రమంలో జిల్లా BJYM ఉపాధ్యక్షులు శ్రీరాముల శ్రీకాంత్, BJYM మండల అధ్యక్షుడు రమేష్, OBC మండల ప్రధాన కార్యదర్శి హరీష్, OBC మండల కార్యవర్గ సభ్యులు సతీష్, బూత్ అధ్యక్షుడు సింగారం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాల నిర్మాణ పనులను త్వరిత గతిన పూర్తి చేయాలి




కామారెడ్డి జిల్లా, జూలై 11 (వాయిస్ టుడే): కామారెడ్డి పట్టణంలో నిర్మాణం జరుగుతున్న మెడికల్ కళాశాల నిర్మాణం పనులను త్వరిత గతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. కామారెడ్డి మెడికల్ కళాశాల నిర్మాణం పనులను మంగళవారం ఆయన పరిశీలించారు. పనులు వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ వెంకటేష్ దోత్రే, మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ వెంకటేశ్వర్లు, జిల్లా ఆస్పత్రి సూపర్డెంట్ విజయలక్ష్మి, అధికారులు పాల్గొన్నారు.

## ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 8 రకాల వైద్య సేవలు పొందవచ్చు

**- జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్**



కామారెడ్డి రూరల్, జూలై 11 (వాయిస్ టుడే) తాడ్వాయి మండలం ఎర్ర పహాడ్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మంగళవారం సందర్శించారు. ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా మహిళలకు అందుతున్న ఎనిమిది రకాల వైద్య సేవలను పరిశీలించారు. గ్రామీణ ప్రాంతాల మహిళలు ఆరోగ్య మహిళ కార్యక్రమం ద్వారా 8 రకాల వైద్య సేవలు పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వైద్య సేవలు అందిస్తున్న తీరును మహిళలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ అక్కడ జరుగుతున్న కార్యక్రమాలపై సంతృప్తిని వ్యక్తం చేశారు.



## త్వరలో విశాలమైన డ్వాక్రా భవన నిర్మాణం

మేడ్చల్ మల్కాజ్గిరి/జవహర్ నగర్ (వాయిస్ టుడే) జూలై 11. మహిళలు బాగుపడితేనే దేశం బాగుపడుతుందని తెలంగాణ ప్రభుత్వం మహిళలకు రాజకీయాల్లో ప్రత్యేక రిజర్వేషన్ కల్పించడంతోనే పరిపాలన దక్షతలో రాణిస్తున్నారని దేశంలో ఎక్కడా లేనివిధంగా మహిళా చట్టాలు తెలంగాణలోనే ఉన్నాయని కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి అన్నారు. మంగళవారం కార్పొరేషన్ కార్యాలయంలో మేయర్ మేకల కావ్య అధ్యక్షతన మంత్రి మల్లారెడ్డి సమక్షంలో డ్వాక్రా సంఘాలకు 12 కోట్ల రుణాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ మహిళా రక్షణలో దేశంలోనే తెలంగాణ ఆదర్శంగా నిలుస్తుందని, ప్రభుత్వం ఇచ్చే రుణాలతో మహిళలు వ్యాపారాలు నెలకొల్పి కోట్ల రూపాయల టర్నోవర్ చేయాలని అన్నారు. జవహర్ నగర్ లో వేలాది కోట్ల రూపాయలతో కార్పొరేషన్ ప్రగతికి చిరునామాగా మారిపోయిందని, ప్రతి కుటుంబంలో మహిళలు మహారాణులని తెలిపారు. కార్పొరేషన్ లో డ్వాక్రా భవనం నిర్మాణం ఏర్పాటుకు మూడు ఎకరాల స్థలం కేటాయించి విశాలమైన భవన నిర్మాణం చేసేందుకు కృషి చేస్తా నన్నారు. డంపింగ్ యార్డులో చెత్త నుంచి విద్యుత్ ఉత్పత్తి చేస్తూ దేశంలోనే నెంబర్ వన్ పవర్ ప్లాంట్ తెలంగాణలో విద్యుత్ ఉత్పత్తి చేస్తుందన్నారు. అనంతరం రూ12, కోట్ల చెక్కును డ్వాక్రా మహిళా సంఘాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ రామలింగం, బ్యాంకు అధికారులు, కార్పొరేటర్లు, కోఆప్షన్స్ సభ్యులు, బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కొండల ముదిరాజ్, మహిళా సంఘాల నాయకురాలు శోభా రెడ్డి, మున్సిపల్ సిబ్బంది, మెస్మా సిబ్బంది, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్. హెచ్. పి ఎస్ అధ్యక్షుడుగా లునావత్ జగపతి నాయక్ నియామకం



వరంగల్: వరంగల్ జిల్లా, పర్వతగిరి మండలం,అన్నారం పెద్ద తండాకు చెందిన లునవాత్ జగపతి నాయక్ ను లంబాడీ హక్కుల పోరాట సమితి(ఎల్.హెచ్.పి.ఎస్) వరంగల్ జిల్లా అధ్యకుడిగా నియమిస్తూ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ జాటోత్ కిషన్ నాయక్ ఉత్తర్వులు జారీచేశారు. ఈ సందర్బంగా జగపతి నాయక్ మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులుగా నియమించినందుకు ధన్యవాదాలు తెలియజేశారు. జిల్లాలో లంబాడీ హక్కుల ఉద్యమాన్ని బలోపేతం చేసేందుకు ఉద్యమిస్తామని చెప్పినారు. ఈ నియామకానికి సహకరించిన వారందరికీ కృతజ్ఞతలు చెప్పినారు.




**వరంగల్: కొత్త పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఉద్యోగులు కార్పొరేషన్ ముందు ఆందోళన**

# ఘనంగా బండి సంజయ్ జన్మదిన వేడుకలు

**జిల్లా వ్యాప్తంగా దేవాలయాల్లో ప్రత్యేక పూజలు,అల్పాహారం ,అన్నదానం, పండ్ల పంపిణీ**



కరీంనగర్ టౌన్, జూలై 11 ( వాయిస్ టుడే): బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ జన్మదిన వేడుకలు కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధమండలలో, గ్రామాల్లో బిజెపి శ్రేణులు ఎంపీ బండి సంజయ్ జన్మదినోత్సవం సందర్భంగా వివిధ కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్యంగా బండి సంజయ్ కుమార్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో,సుఖ సంతోషాలతో జీవించాలని, మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్షిస్తూ పలు ప్రాంతాల్లో దేవాలయాల్లోప్రత్యేక పూజలు అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. బిజెపి మైనారిటీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎం డి ముజీబ్ , జిల్లా అధ్యక్షుడు సమీ పర్వేజ్ ఆధ్వర్యంలో ఆరేపల్లి దర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించి, పండ్లు పంపిణీ చేశారు. అలాగే స్థానికంగా ఉన్న ఓ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థులకు నోటుబుక్కులు పెన్నులు పంపిణీ చేశారు.మైనార్టీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బల్బీర్ సింగ్ ఆధ్వర్యంలో వృద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు.బిజెపి ఈస్ట్ జోన్ నాయకుడు తోట అనిల్ ఆధ్వర్యంలో సరస్వతీ శిశు మందిర్ విద్యార్థులకు నోట్ బుక్ లు, పెన్నులు పంపిణీ చేశారు.బిజెపి నాయకుడు వేముల విజయ్ ఆధ్వర్యంలో కరీంనగర్ బస్టాండ్ వద్ద అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.బిజెపి ఈస్ట్ జోన్ ప్రధాన కార్యదర్శి మాసం గణేష్ ఆధ్వర్యంలో 9వ డివిజన్లో అనాధాశ్రమంలో అన్నదానం, అనాథ పిల్లలకు పండ్లు బిస్కెట్లు పంపిణీ చేశారు.బిజెపి కార్యవర్గ సభ్యుడు రేడ్డిడ్డి బాలు ఆధ్వర్యంలో సుష్మ స్వరాజ్ చౌరస్తాలో 300 మందికి అల్పాహారం ఏర్పాటు చేశారు. బిజెపి కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావ్, పశ్చిమ జోన్ అధ్యక్షులు నరహరి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కేక్ కటింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సెంట్రల్ జోన్ ప్రధాన కార్యదర్శి తనుకు సాయి ఆధ్వర్యంలో గణేష్ నగర్ లో బండి సంజయ్ జన్మదినోత్సవ కేక్ కటింగ్ చేశారు. ఆయా ప్రాంతాల్లో పాల్గొన్న బిజెపి నాయకులు మాట్లాడుతూ బండి సంజయ్ కుమార్ క్రమశిక్షణకు మారుపేరుగా నిలుస్తారని, అందుకే సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర అధ్యక్షుడిగా, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యుడి వరకు ఎదిగ గలిగారన్నారు. బండి సంజయ్ కుమార్ పోరాట తత్వం, దృఢ సంకల్పం తోనే ప్రజల మనసు గెలుచుకున్నారని, అందుకే ప్రజా ప్రతినిధిగా అనేక పదవులు బండి సంజయ్ నిర్వర్తించారని, నేడు ప్రజా ఆశీస్సులతో పార్లమెంట్ సభ్యునిగా కొనసాగుతున్నారని తెలిపారు. ఎంపి బండి సంజయ్ కుమార్ ఇలాంటి జన్మదినోత్సవాలు నిండు నూరేళ్లు జరుపుకొని మరింత ఉన్నత శిఖరాలు చేరుకోవాలని వారంతా ఈ సందర్భంగా ఆకాంక్షించారు. వివిధ ప్రాంతాల్లో జరిగిన జన్మదిన వేడుకల్లో బిజెపి మాజీ జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ, కరీంనగర్ పార్లమెంట్ కన్వీనర్ ప్రవీణ్ రావు, మైనార్టీ మోర్చ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిఎండి ముజీబ్, సమీ పర్వేజ్, బీజేవైఎం రాష్ట్ర ఉపాధ్యక్షుడు దురిశెట్టి సంపత్,సెంట్రల్ జోన్ అధ్యక్షులు కార్పొరేటర్ అనూప్ , జానపట్ల స్వామి, కటకం లోకేష్, బల్బీర్ సింగ్ ,మంతిని కిరణ్, విజయభాస్కర్, ఉప్పరపల్లి శ్రీనివాస్, అవదుర్తి శ్రీనివాస్, మాసం గణేష్,ఈసంపల్లి మహేష్, తోట అనిల్ , చింతల కిషన్ ,ప్రఫుల్, బాలు, నరహరి లక్ష్మారెడ్డి, బండ రమణారెడ్డి, కిరణ్, సుధాకర్, దేవిశెట్టి నవీన్, సాయి చందు, కలికోటమోహన్,అరవింద్, రోహిత్, సాయినాథ్, అజయ్, మారుతి పాల్గొన్నారు.

## రైతుల ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ ఉరితీత



కరీంనగర్ టౌన్, జూలై 11 ( వాయిస్ టుడే): రాష్ట్రంలో ఉచిత విద్యుత్తు అవసరం లేదంటూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చేసిన ప్రకటన నేపథ్యంలో, కాంగ్రెస్ పార్టీ వ్యవసాయ రైతు వ్యతిరేక ఆలోచనా విధానానికి వ్యతిరేకంగా నేడు తెలంగాణ చౌక్ లో టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను ఉరి తీయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బీసీ సంక్షేమ పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావుతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి గంగుల కమలాకర్ మాట్లాడుతూ ఉచిత విద్యుత్ కార్యక్రమాన్ని రద్దు చేయాలన్న దుర్మార్గపు ఆలోచన కాంగ్రెస్ పార్టీది. గతంలో కూడా విద్యుత్ ఇవ్వకుండా రైతులను గోసపెట్టిన చరిత్ర కాంగ్రెస్ పార్టీది. మరోసారి తన రైతు వ్యతిరేక విధానాలను కాంగ్రెస్ పార్టీ బయటపెట్టుకుంది. దీన్ని తెలంగాణ రైతాంగం తెలంగాణ ప్రజలు తీవ్రంగా వ్యతిరేకించాలి అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ రావు, కార్పొరేటర్లు బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పాల్గొన్నారు పాల్గొన్నారు.

## వడాయిగూడెంలో బిఆర్ఎస్ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం

వడాయిగూడెం: యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం వడాయిగూడెం గ్రామంలో మంగళవారం రోజు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల ముఖ్య సమావేశం గ్రామ సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ , మండల పార్టీ అధ్యక్షులు జనగం పాండు , ప్రధాన కార్యదర్శి ఓం ప్రకాష్ , టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో సర్పంచ్ గుండు మనీష్ గౌడ్ గ్రామంలో పెండింగ్ లో ఉన్న పలు సమస్యలను అతి త్వరలో పూర్తి చేసుకుంటామని , గ్రామానికి అన్ని విధాలుగా స్థానిక ఎమ్మెల్యే అండదండలు ఉన్నాయని , అందులో భాగంగానే బీసీ కమిటీ హాల్ , ఎస్సీ కమిటీ హాల్ నిర్మాణానికి ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి నిధులు కేటాయించాలని , అందుకు ఎమ్మెల్యేకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. టియుడబ్ల్యూజే రాష్ట్ర కార్యదర్శి గుండు ముత్తయ్య గౌడ్ మాట్లాడుతూ రాష్ట్రంలో 2014 తర్వాత రాష్ట్రం ఎంతో అభివృద్ధి చెందిందని , గ్రామాలలోని చెరువులు నిండుకుండలా ఉన్నాయని , గత ఎన్నికలలో స్థానిక ఎమ్మెల్యేకు 90 శాతం ఓట్లు వేశామని , ఈసారి జరగబోయే ఎన్నికల్లో 100 శాతం ఓట్లు వేసి భారీ మెజార్టీతో గెలిపించుకోవలసిన బాధ్యత గ్రామ ప్రజలకు ఉందని ఆయన అన్నారు . మండల పార్టీ అధ్యక్షులు మాట్లాడుతూ భువనగిరి మండల వ్యాప్తంగా ఉన్న అన్ని గ్రామాలలో ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించి జరగబోయే ఎన్నికల పట్ల ఓటర్లకు అవగాహన కల్పిస్తున్నామని , ఎమ్మెల్యే శేఖర్ రెడ్డి రాష్ట్ర ప్రభుత్వం నుంచి వచ్చే అనేక సంక్షేమ పథకాలు నియోజకవర్గ వ్యాప్తంగా అందరికీ అందేలా కృషి చేస్తున్నారని , ఈసారి జరగబోయే ఎన్నికలలో భారీ మెజార్టీతో శేఖర్ రెడ్డిని గెలిపించి మంత్రి పదవి చేపట్టే దిశగా నియోజకవర్గ ప్రజలు శేఖర్ రెడ్డిని ఆశీర్వదిస్తున్నారని తెలిపారు.



## నిబంధనలు పాటించని వైన్ షాపులను సీజ్ చెయ్యాలి

**రోడ్లపై మందుబాబులు వీరంగం సృష్టిస్తున్న పట్టించుకునే నాధుడు కరువు**

**సిపిఐ నగర కార్యదర్శి కసిరెడ్డి సురేందర్ రెడ్డి, సహాయ కార్యదర్శి పైడిపల్లి రాజులు**

కరీంనగర్, జులై 11 (వాయిస్ టుడే): కరీంనగర్ నగరంలో వైన్ షాపులు ప్రభుత్వ నిబంధన పాటించకుండా ఇష్టారాజ్యంగా సమయపాలన పాటించకుండా వారికి నచ్చినట్లు ఉదయం ఐదు గంటలకే వైన్ షాపులు తీస్తూ ప్రజల ప్రాణాలతో చెల్లగాటం ఆడు తున్నారని కశిరెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు ఆగ్రహం వ్యక్తం చేశారు.

మంగళవారం రోజున నిబంధనలు పాటించని వైన్ షాప్ లపై చర్యలు తీసుకోవాలని కోరుతూ సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో ఎక్సైజ్ ఆఫీస్ సూపర్డెంట్ శర్మ గారికి వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా కసి రెడ్డి సురేందర్ రెడ్డి, పైడిపల్లి రాజు మాట్లాడుతూ కరీంనగర్ నగరంలో మద్యం షాపుల కు అడ్డు అదుపు లేకుండా పోయిందని కరీంనగర్ ప్రధాన బస్టాండ్ వద్ద ఉన్న వైన్ షాపు వద్ద రోడ్డుపైనే మద్యం బాబులు వీరంగం సృష్టిస్తున్నారని అటునుండి ప్రయాణికులు, మహిళలు వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారని అదేవిధంగా అంబేద్కర్ స్టేడియం దగ్గరలో ఉన్న వైన్ షాపు యజమాన్యం పూర్తిగా బజారులోనే మద్యం బాబులను ఓపెన్ డ్రంక్ పెడుతుందని కోట్ల రూపాయలతో స్మార్ట్ సిటీ డబ్బులతో నిర్మించిన వాకింగ్ ట్రాక్ లు మందు బాబులకు అడ్డాలుగా మారాయని దీనిని పట్టించుకోవడంలో పోలీసులు కూడా విఫలం చెందారని గ్రామాల్లో వ్యవసాయ బావుల దగ్గరికి వెళ్లి దాడులు చేసే పోలీసులు నగరంలో స్కూల్లో దగ్గర్లోని స్కూల్ పిల్లలు మహిళలు అటు నుండి వెళ్లాలంటేనే జగ్గుతున్నారని ఇటువంటి ప్రాంతాల్లో దాడులు ఎందుకు చేయడం లేదని వారు ఆక్రోషంవ్యక్తం చేశారు. రామ్ నగర్ లోని వైన్స్ వద్ద కూడా ఇదే తంతు ఉందని కరీంనగర్ నగరంలో వైన్ షాపులు ఏమాత్రం నిబంధనలు పాటించడం లేదని ఎక్సైజ్ అధికారులు వెంటనే నిబంధనలు పాటించని రోడ్లపై మందు తాగుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని నిబంధనలు పాటించని వైన్ షాపులను సీజ్ చేయాలని లేని పక్షంలో సిపిఐ ఆందోళన చేస్తుందని వారు వినతిపత్రంలో అధికారులకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో చట్ల సురేష్, సాయి, సందీప్ తదితరులు పాల్గొన్నారు.

# పేద విద్యార్థులకు అండగా మధుర చారిటబుల్ ట్రస్ట్

ఉప్పల్ జూలై 11- (వాయిస్ టుడే న్యూస్) ఉప్పల్ నియోజకవర్గం హబ్సిగూడ డివిజన్ లో జిల్లా పరిషత్ హై స్కూల్లో మధుర చారిటబుల్ ట్రస్ట్ వారి ఆధ్వర్యంలో పేద విద్యార్థులకు చేయూత కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ అండ్ చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి హాజరు కావడం జరిగింది.

హబ్సిగూడ డివిజన్ లో గల జిల్లా పరిషత్ హై స్కూల్ లో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మధుర చారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ & చైర్మన్ రాగిడి లక్ష్మారెడ్డి పాఠశాలలో విద్యార్థిని విద్యార్థులకు నోటు పుస్తకాలు స్టడీ మెటీరియల్స్ మరియు ప్లేట్లను తన చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. రాగిడి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ తాను గత 25 సంవత్సరాల నుండి మధుర చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను దత్తత తీసుకొని, పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు తన వంతు సహాయంగా నోటి పుస్తకాలు, స్టడీ మెటీరియల్స్, ప్లేట్లు, అందజేశారు. అలాగే క్రీడా సామాగ్రి మరియు ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థిని విద్యార్థులకు నగదు పారితోషకం తో పాటు, ప్రథమ శ్రేణి, ద్వితీయ శ్రేణి, తృతీయ శ్రేణి, బ్యాచ్ లను విద్యార్థులకు అందచేశారు.



ఆర్థికంగా పై చదువులు చదవలేని విద్యార్థిని విద్యార్థులకు తమ ట్రస్టు ద్వారా సహాయ సహకారాలు, విదేశీ చదువులు చదువుకునే వారికి ప్రోత్సాహకాలు అందిస్తూ, వారి భవిష్యత్తుకు బాటలు వేయడం జరిగింది అని రాగిడి లక్ష్మారెడ్డి తెలియజేశారు

ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద విద్యార్థిని విద్యార్థులకు సహాయ సహకారాలు అందించిన ఘనత మధుర చారిటబుల్ ట్రస్ట్ ది అని ఆయన తెలియజేశారు.

రాబోవు రోజుల్లో ఉప్పల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని డివిజన్లో గల ప్రభుత్వ పాఠశాలలో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపడతామని లక్ష్మారెడ్డి తెలియజేశారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ కౌన్సిలర్ బిక్షపతి, టిపిసిసి మైనార్టీస్ జనరల్ సెక్రెటరీ సంజయ్ జైన్, హబ్సిగూడ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాలేరు జే నవీన్, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వంజరి సంతోష్, ఉప్పల్ నియోజకవర్గం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు లక్ష్మి, మురళీకృష్ణ ముదిరాజ్, శ్యాం కుమార్, సాంసంన్, ఉప్పల్ డివిజన్ మైనారిటీస్ చైర్మన్ గజ్జల రాజు, శ్రావణ్ కుమార్, సన్నీ గౌడ్, పవన్ తదితరులు పాల్గొన్నారు.



## అవకాశాలు అందిపుచ్చుకుంటేనే అద్భుత భవిష్యత్తు : లయన్ కె గోవిందరాజ్

కరీంనగర్ టౌన్, జూలై 11 ( వాయిస్ టుడే): డిజిటల్ యుగంలో అపరిమిత పోటీతో పాటు అద్భుత అవకాశాలు కూడా ఆహ్వానిస్తున్నాయని, కాలానుగుణంగా వచ్చిన అవకాశాలను చేజిక్కించుకున్న యువత మాత్రమే విజయశిఖరాలు చేరతారని లయన్ మల్టిపుల్ లియో చైర్మన్ లయన్ కె గోవిందరాజు యువతకు ఉద్బోదించారు.పట్టణంలోని ఆల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల సమావేశ మందిరంలో ఏర్పాటు చేసి నూతన లియా క్లబ్ పాలకవర్గ ప్రమాణీకరణోత్సవంలో ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ లియో ఉద్యమం ద్వారా నేటి కళాశాల, పాఠశాల యువతలో వ్యక్తిత్వ వికాసంతో పాటు పలు నైపుణ్యాలను అలవర్చుకునే సదవకాశం లియో విద్యార్థులకు ఉంటుందని అన్నారు. కమ్యూనికేషన్, ప్రాబ్లమ్ సాల్వింగ్, క్రిటికల్ థింకింగ్ లాంటి ఆధునిక ప్రాధాన్య నైపుణ్యాలు పెంచుకోవడానికి లియో క్లబ్బులు అపూర్వ వేదికలుగా ఉపకరిస్తాయని వివరించారు.నూతన లియో కార్యవర్గాన్ని ప్రతిష్టిస్తూ జిల్లా రెండవ ఉప గవర్నర్ లయన్ సింహరాజు కోదండరాములు మాట్లాడుతూ లియో క్లబ్బుల్లో చురుకుగా సేవలు అందించే యువతలో నాయకత్వ లక్షణాలు పెంపొందించ బడతాయని తెలిపారు. ఆల్ఫోర్స్ డిగ్రీ కళాశాల లియో క్లబ్ అధ్యక్షురాలిగా లియో నాయిని ప్రణవి, కార్యదర్శిగా లియో వై పావని, కోశాధికారిగా టి లక్ష్మి ప్రసన్నతలో పాటు ఉపాధ్యక్షులు, సహ కార్యదర్శులు, డైరెక్టర్లు పదవి ప్రమాణం చేశారు.ఈ కార్యక్రమంలో ఇటీవల రాష్ట్ర మల్టిపుల్ స్థాయిలో పలు బహుమతులు గెలుపొందిన ఆల్ఫోర్స్ లియో విద్యార్థినిలకు లయన్ గోవిందరాజ్ బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆల్ఫోర్స్ చైర్మన్ లయన్ వి రవిందర్ రెడ్డి, డిసిఎస్ లయన్ మంద వెంకట రమణారెడ్డి, జిల్లా అదనపు కార్యదర్శి లయన్ కెప్టెన్ బుర్ర మధుసూదన్ రెడ్డి, శాతవాహన క్లబ్ అధ్యక్షులు లయన్ యాదగిరి శేఖర్ రావు,లియో జిల్లా చైర్మన్ లయన్ బూర శ్రీనివాస్, జెడ్‌సి సంపత్ కుమారిలు మాట్లాడి లియో సభ్యులకు మార్గదర్శనం చేయగా జెడ్‌సి లయన్ రావికంటి కృష్ణ కిషోర్, కార్యదర్శి లయన్ ఏ లక్ష్మారెడ్డి, కోశాధికారి లయన్ కోట సత్యం, లయన్ మేచినేని సత్యనారాయణ రావు, కళాశాల సమన్వయ కర్త గోలి శ్రీనివాస్, లియో రవిరాజ్, జిల్లా లియో అధ్యక్షురాలు మస్కాన్ ఫాతిమా, పూర్వ అధ్యక్షులు వైష్ణవి, లియో సభ్యులు పాల్గొన్నారు.



## క్షేత్రస్థాయిలో దిగ్విజయనేత ఎంపీ బండి సంజయ్

**ఎంపీ బండి సంజయ్ జన్మదిన వేడుకల్లో బిజెపి శ్రేణులు**

కరీంనగర్ టౌన్ , జూలై 11 ( వాయిస్ టుడే): భారతీయ జనతా పార్టీలో అతి సామాన్య కార్యకర్త నుండి రాష్ట్ర అధ్యక్షునిగా, జాతీయ కార్యవర్గ సభ్యునిగా ఎదిగిన తీరు , ప్రజా ఆశీస్సులతో కార్పొరేటర్ నుండి నేడు కరీంనగర్ పార్లమెంట్ సభ్యునిగా కొనసాగుతున్న బండి సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో దిగ్విజయ నేత అని బిజెపి శ్రేణులు కొనియాడారు. బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు, బిజెపి మాజీ రాష్ట్ర అధ్యక్షులు, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ జన్మదినాన్ని పురస్కరించుకొని పట్టణంలోని మంచిర్యాల చౌరస్తాలో గల అభయాంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజ, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు మాట్లాడుతూ ఎంపీ బండి సంజయ్ కుమార్ పార్టీలో రాణించిన తీరు ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకంగా , ఆదర్శనీయంగానిలుస్తుందన్నారు. ముఖ్యంగా బండి సంజయ్ కుమార్ తనదైన శైలిలో భారతీయ జనతా పార్టీ బలోపేతానికి ఎనలేని కృషి చేశారని, ఎంపీగా కరీంనగర్ పార్లమెంటు పరిధిలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టారని పేర్కొన్నారు. ఎంపీ బండి సంజయ్ కుమార్ ఇలాంటి జన్మదినోత్సవాలు నిండు నూరేళ్లు జరుపుకొని, పార్టీలో, ప్రజాక్షేత్రంలో మరింత ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని వారు ఈ సందర్భంగా ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కటకం లోకేష్, భోగ విజయ్ భాస్కర్, ఉప్పరపల్లి శ్రీనివాస్, ఈసపల్లి మహేష్, బొంతల కళ్యాణ్ చంద్ర,పాదం శివరాజ్, చిట్టిబాబు, ఆకుల నరేష్, బండ రమణారెడ్డి, ప్రసాద్, జాడి బల్ రెడ్డి, సుధాకర్ పటేల్, సత్యనారాయణ పాల్గొన్నారు.



## అసత్య ఆరోపణలు మానుకోవాలి గొల్లపల్లి సర్పంచ్ లావణ్య మల్లేష్

కామారెడ్డి జిల్లా జులై 11(వాయిస్ టుడే ప్రతినిధి: శ్రీనివాస్) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక పల్లెలను సీఎం కేసీఆర్ అభివృద్ధి చేస్తుంటే, ఆ అభివృద్ధిని చూసి ఓర్వలేక కొంతమంది కాంగ్రెస్ పార్టీ నాయకులు అభివృద్ధి జరుగ లేదని తప్పుడు ప్రచారం చేస్తున్నారని గొల్లపల్లి గ్రామ సర్పంచ్ జీల్ల లావణ్య మల్లేష్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా గొల్లపల్లి గ్రామపంచాయతీ కార్యాలయం ముందు మీడియా సమావేశం నిర్వహించారు. మీడియాతో గ్రామ సర్పంచ్ లావణ్య మల్లేష్. గ్రామ కమిటీ అధ్యక్షులు అంజయ్య,కో ఆప్షన్ నెంబర్ మర్రి భూమయ్య, ఉప సర్పంచ్ నరసయ్య మాట్లాడారు సీఎం కేసీఆర్ పల్లెలను అభివృద్ధి చేస్తుంటే కొంతమంది వారే డ్రైనేజీలు కూల్చి, వారే ప్రెస్ కు మరియు మండల గ్రూపులో ఫొటోస్ వీడియోస్ పెట్టారని, ఏదైనా సమస్య ఉన్నట్టయితే గ్రామపంచాయతీ పాలవర్గానికి తెలపాలి కానీ, తప్పుడు ప్రచారం చేయడం మానుకోవాలని డిమాండ్ చేశారు, వారికి ఈ సందర్భంగా మేము ఒక్కటే తెలియజేస్తున్నాం, కాంగ్రెస్ ప్రభుత్వం 60 సంవత్సరాలు అధికారంలో ఉన్నప్పుడు మన గ్రామం ఎంత అభివృద్ధి చెందిందో. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వచ్చాక ఇప్పుడు ఎంత అభివృద్ధి చెందిందో అది తెలుసుకోవాలని డిమాండ్ చేశారు, ఇలాంటి అసత్య ఆరోపణలు ఇప్పటికైనా మానుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్స్ రాజయ్య, రెడ్డి రాజమణి, అనసూయ, అంజయ్య, మల్లయ్య, టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రెడ్డి మల్లేష్, ఉపాధ్యక్షులు నరసయ్య,గ్రామ పాలకవర్గం పాల్గొన్నారు.

# గర్భిణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూసుకోవాలి

**ప్రభుత్వ ఆసుపత్రులపై నమ్మకం కలిగించేలా వైద్యులు పనిచేయాలి**

**ఆత్మీయతతో కూడిన మెరుగైన వైద్య సేవలు అందేలా చూడాలి**

**జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి**



రాజన్న సిరిసిల్ల, జులై 11 (వాయిస్ టుడే): ప్రభుత్వ ఆసుపత్రికి పరీక్షలు, చికిత్స, డెలివరీ కోసం వచ్చే గర్భిణులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా వేగంగా సేవలు అందేలా చూడాలనీ వైద్యాధికారులు, మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ లకు జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి సూచించారు.మంగళవారం జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి వేములవాడ ఏరియా ఆసుపత్రి, జిల్లా ఆసుపత్రి లో ప్రసూతి సేవల కోసం వచ్చే గర్భిణులకు వైద్య సేవలు వేగంగా అందించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పిఆర్ వ్యవస్థ (మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్) ట్రయల్ రన్ అమలును పరిశీలించారు.ఆసుపత్రికి వచ్చిన గర్భిణుల వివరాలు నమోదు నుంచి , పరీక్షలు, స్కానింగ్, లేబర్ రూం తదితర సేవలను పరిశీలించారు. గర్భిణిలలో జిల్లా కలెక్టర్ స్వయంగా మాట్లాడారు. పిఆర్ వ్యవస్థ ప్రభావంతంగా అమలు అయ్యేందుకు వైద్యాధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ వ్యవస్థ లో అమలులో మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ పాత్ర ఎంతో కీలకం అన్నారు.జిల్లా ఆస్పత్రిలో వేములవాడ ఏరియా ఆసుపత్రిలో నియమించిన 13 మంది మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ లు అంకిత భావంతో విధులు నిర్వర్తించాలన్నారు. 3 షిఫ్ట్ లలో 24 గంటలు అందుబాటులో ఉండాలన్నారు.హెల్త్ సూపర్ వైజర్ లను, వారి సహాయకులుగా ఏర్పాటు చేసిన నర్సింగ్ విద్యార్థును సులభంగా గుర్తించేలా ఏర్పాటు చేసిన ప్రత్యేక డ్రెస్ కోడ్ బ్లెజ్ కోట్, స్లీవ్ లెస్ బ్లేజ్ ను విధిగా ధరించాలని చెప్పారు. ఆస్పత్రికి వచ్చే పేషెంట్లు గర్భిణీలకు స్టార్టింగ్ నుంచి ఎండింగ్ వరకు అన్ని రకాల వైద్య సేవలను మెటర్నిటీ సర్వీస్ ఎగ్జిక్యూటివ్ లు, నర్సింగ్ విద్యార్థినీలు దగ్గరుండి అందించాలన్నారు.పరిశీలన లో కలెక్టర్ వెంట జిల్లా ఆసుపత్రి పర్యవేక్షకులు డా.మురళీధర్ రావు, వేములవాడ ఆసుపత్రి పర్యవేక్షకులు డా. మహేష్, మెటర్నిటీ ప్రోగ్రాం అధికారి డా.మహేష్, ఆర్ఎంఓ డా.సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి వారాల ఆర్థిక సహాయం



రఘునాథపల్లి, జులై 11, (వాయిస్ టుడే). రఘునాథపల్లి మండలంలోని మేకలగట్టు గ్రామానికి చెందిన బొట్ల కుమార్ ఇటీవల మరణించగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉపముఖ్యమంత్రి, స్థానిక ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ఆదేశానుసారం రఘునాథపల్లి బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వారాల రమేష్ యాదవ్ రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. మంగళవారం వారాల రమేష్ యాదవ్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సంధ్యారాణి కిరణ్ గౌడ్, జనగామ మార్కెట్ డైరెక్టర్ శివరాత్రి రాజు, గ్రామ శాఖ అధ్యక్షులు ఉడత సమ్మయ్య, జీబీ తండ గ్రామ సర్పంచ్ వెంకట్ నాయక్, ఉప సర్పంచ్ వీరన్న, మాజీ సర్పంచ్ ఇల్లందుల రవి, ఎస్సీ సెల్ మండల నాయకులు శాగ కుమార్, మండల యూత్ ఉపాధ్యక్షులు శాగ నగేష్, మండల నాయకులు ఇల్లెందుల సంపత్, ఖిలాషాపూర్ గ్రామ శాఖ యూత్ అధ్యక్షులు మేడే అశోక్, యూత్ నాయకులు భరత్ గౌడ్, ముక్క సిద్దయ్య, ముక్క విమల, బొట్ల శంకర్, పార్టీ సోషల్ మీడియా ఇంచార్జ్ జోగు శ్రీకాంత్, గ్రామస్తులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.



## వేములవాడ టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ సభ్యుల ఐడెంటి కార్డులు పంపిణీ

**జాతీయ కౌన్సిల్ సభ్యులు కుడుతాడు బాబురావు, యూసుఫ్**

**వేములవాడ నియోజకవర్గ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్**



వేములవాడ జూలై 11 (వాయిస్ టుడే) వేములవాడ టిడబ్ల్యూజేఎఫ్ ప్రెస్ క్లబ్ సభ్యుల ఐడెంటి కార్డులు పంపిణీ చేసిన జాతీయ కౌన్సిల్ సభ్యులు కొడతాడు బాబురావు, యూసుఫ్ జిల్లా అధ్యక్షులు పెనుక రవి, వేములవాడ నియోజకవర్గం టిడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షులు కొప్పుల ప్రసాద్ ఆధ్వర్యంలో సభ్యులకు ఐడెంటి కార్డులు అందజేయడం జరిగింది. ఇట్టి సమావేశంలో పలు అంశాలను చర్చించడం జరిగింది. జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలు, అర్హులైన జర్నలిస్టులందరికీ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల స్థలాలు, మొదలగు సమస్యలపై చర్చించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి అవధూత శ్రీధర్, ఉపాధ్యక్షులు కవ్వాల సురేందర్, గోగికారి సత్యం, క్యాషియర్ సుంకరి నరేందర్,ఆర్గనైజింగ్ సెక్రటరీ నందగిరి చంద్రశేఖర్, సంయుక్త కార్యదర్శి సాబీర్, ప్రచార కార్యదర్శిగా చింతల శ్రీనివాస్, న్యాయ సలహాదారు తోట శేఖర్. కార్యవర్గ సభ్యులు ఎండి షరీఫ్, వాసాల వెంకటస్వామి, నడిగట్ల బిక్షపతి, శెట్టి వేణు, గోపు ప్రవీణ్, రఫిక్ షాహిద్ , కోటగిరి శేఖర్, బిక్షపతి, జవ్వాజి అంజయ్య, తదితరులు పాల్గొన్నారు.



## గల్ఫ్ లో మృతి చెందిన కుటుంబాన్ని పరామర్శించిన వడ్డేపల్లి సుభాష్ రెడ్డి

కామారెడ్డి జిల్లా:జులై 11(వాయిస్ టుడే) కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండలం ఉప్పల్వాయి గ్రామానికి పురం సిద్ది రాములు, గత కొన్ని రోజుల క్రితం గల్ఫ్ దేశంలో చనిపోవడంతో వారి కుటుంబాన్ని పరమర్శించి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన ఎల్లారెడ్డి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ వడ్డేపల్లి సుభాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో రామారెడ్డి జెడ్పిటిసి నారెడ్డి మోహన్ రెడ్డి, పోసానిపేట్ సర్పంచ్ గీరెడ్డి మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మ దహనం

కామారెడ్డి జిల్లా:జులై 11(వాయిస్ టుడే ) కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా సదాశినగర్ మండలం లింగంపల్లి రైతుకు వేదిక వద్ద టిఆర్ఎస్ నాయకులు రైతులు కలిసి రేవంత్ రెడ్డి బొమ్మ దగ్ధం చేశారు ఈ సందర్భంగా సదాశివ నగర్ మాజీ జెడ్పిటిసి పడిగేల రాజేశ్వరరావు మాట్లాడుతూ తెలంగాణలో రైతులు తెల్లబడితే కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఓర్చుకోవడం లేదని ఆరోపించారు దేశంలోనే పంటలు పండించడంలో తెలంగాణ రైతులు కేసీఆర్ ఆలోచన విధానం వల్ల రెండో స్థానంలో నిలిచి అన్నపూర్ణగా నిలవడం కాంగ్రెస్ పార్టీకి రేవంత్ రెడ్డికి కడుపు మంటగా మారిందని ఆయన ఆరోపించారు రేవంత్ రెడ్డి సొంత నిర్ణయం లేక కాంగ్రెస్ పార్టీ నిర్ణయం రైతుల పట్ల మాట్లాడిన విధానం స్పష్టం చేయాలన్నారు ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్ టిడిపి రైతుల ఉసురు తీసిందని ఇప్పుడిప్పుడే తెలంగాణలో టిఆర్ఎస్ ప్రభుత్వం కెసిఆర్ 24 గంటల ఉచిత కరెంటు రైతు బంధు వరి కొనుగోలు లాంటి కార్యక్రమాలు నిర్వహించి రైతులకు ఆత్మస్థైర్యం పెంచిన ఘనత కెసిఆర్ ప్రభుత్వం దే అన్నారు కాంగ్రెస్ పార్టీ రైతుల పట్ల ఎంత విషయంతో ఉందో రేవంత్ మాటలతో బయటపడిందని ఆయన ఆరోపించారు ఇప్పటికైనా కాంగ్రెస్ పార్టీ నాయకులు రైతుల పట్ల వారి విధానం ఏందో స్పష్టం చేయాలని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో లింగంపల్లి గ్రామ సర్పంచ్ సాయిలు ఉపసర్పంచ్ దామోదర్ రైతుబంధు గ్రామ అధ్యక్షుడు గంగారెడ్డి మండల వడ్డే సంఘం అధ్యక్షుడు శైలేందర్ యూత్ నాయకుడు సతీష్ గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు సుధాకర్ సాకలి సతీష్ పెద్ద వీర గంగాధర్ ఎడ్ల నర్సింలు సాకలి రాములు సాకలి గంగయ్య చిన్న బీర ప్రవీణ్ ఎడ్ల సాయిరాం చిన్నబీర శంకర్ దళపతి ఉండేది శేఖర్ సాయిలు దత్తురావు తదితరులు పాల్గొన్నారు.

**కరీంనగర్ పట్టణ మణిహారం అయిన మానేరు రివర్ ఫ్రాంట్ పనుల పై సంబంధిత అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర బిసి సంక్షేమ, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్, నగర మేయర్ యాదగిరి సునీల్ రావు,జిల్లా కలెక్టర్ ఆర్ వి కర్ణన్, సి పి సుబ్బారాయుడు, గ్రంధాలయ చైర్మన్ అనిల్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ మధు, డిప్యూటీ మేయర్ చల్ల స్వరూపారాణి హరి శంకర్ పాల్గొన్నారు.**



## మృతుల కుటుంబాలకు 15వేలు అందజేసిన చిగుర్ల శ్రీనివాస్



చిగురుమామిడి (వాయిస్ టుడే): కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం రామచ గ్రామానికి చెందిన ముగ్గురు యువకులు అరవింద్,శివరాత్రి సంపత్,శివరాత్రి ఆంజనేయులు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతిచెందగా వారి ఒక్కొక్కరి కుటుంబానికి అదే గ్రామానికి చెందిన చిగుర్ల శ్రీనివాస్ కుటుంబానికి 5వేల రూపాయల చొప్పున మంగళవారం అందజేశారు.ముగ్గురి కుటుంబాలకు 15వేల రూపాయలను అందజేసినట్లు వారు చెప్పారు. ఆపద సమయంలో అండగా నిలిచిన శ్రీనివాస్ కు బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు.ప్రభుత్వం బాధిత కుటుంబాలను ఆదుకోవాలని శ్రీనివాస్ కోరారు.

## జాతీయ మానవ హక్కుల కమిటీ మండల అధ్యక్షుడుగా కంది శ్రీనివాస్ నియామకం



చిగురుమామిడి (వాయిస్ టుడే): జాతీయ మానవ హక్కుల కమిటీ చిగురుమామిడి మండల అధ్యక్షుడిగా మండలంలోని సుందరగిరి గ్రామానికి చెందిన కంది శ్రీనివాస్ ను నియమిస్తూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా అధ్యక్షులు శ్రీరాముల రమేష్,జిల్లా అధ్యక్షులు ఆకుల సంజీవరావు, జిల్లా కార్యదర్శి సుధాకర్ లు నియామకపు పత్రాలను మంగళవారం అందజేశారు.జాతీయ మానవ హక్కుల కమిటీ రాష్ట్ర అధ్యక్షులు మొగుళ్ల భద్రయ్య ఆదేశాల మేరకు అన్ని మండలాల్లో కమిటీలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.తన నియమాకానికి సహకరించిన అందరికీ శ్రీనివాస్ కృతజ్ఞతలు తెలిపారు. శ్రీనివాస్ నియామకం పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో శంకరపట్నం మండల అధ్యక్షులు దండు సమ్మయ్య ఉపదేషులు మోత సదయ్యతదితరులు ఉన్నారు.



## భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలి

**జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి**

జగిత్యాల జిల్లా బ్యూరో(జులై 11,23)వాయిస్ టుడే:అన్యాక్రాంతం అవుతున్న ప్రభుత్వ భూములు కాపాడాలని,దళితులకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని డిమాండ్ చేస్తూ మంగళవారం రోజున ధర్మారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన నిరసన,రాస్తారోకో కార్యక్రమంలో జగిత్యాల జిల్లా డిసిసి అధ్యక్షులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్(మాజి జెడ్పీ చైర్మన్) పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ధర్మారం మండలంలోని నర్సింగపూర్, ఖిలవనపర్తి, కొత్తూరు, కటికెనపల్లి, బొమ్మారెడ్డిపల్లి, ధర్మారం మండల కేంద్రంలో ఉన్న ప్రభుత్వ భూములను కొంతమంది నాయకులు కబ్జాలు చేసి విక్రయాలు జరుపుతున్నారని,కొంత మంది దొంగపట్టలు చేసుకున్నారని ఆరోపించారు.ప్రభుత్వం ప్రభుత్వ భూములు సర్వే చేసి,భూమిలేని నిరుపేదలకు మూడు ఎకరాల భూమి పంపిణీ చేయాలని కోరారు.అనంతరం ధర్మారం మండల డిప్యూటీ తహసీల్దార్ కి వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ధర్మారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆవుల శ్రీనివాస్, మాజీ ఎంపీటీసీ బొల్లి స్వామి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు గంధం మహిపాల్,బీసీ సెల్ అధ్యక్షులు మోటపలుకుల అశోక్,కాంపెల్లి రాజేశం,అరిగే లింగయ్య,కరేటి వేణు మాధవ్, ఈదుల శ్రీనివాస్, తుమ్మల తిరుపతి,ఏదుల్ల అంజయ్య,మహమ్మద్ అష్రాఫ్, మహమ్మద్ రఫీ, మెండే మహేందర్,ఉత్తేమ్ రాజన్న,తుమ్మ నరేష్,నార లక్ష్మణ్, సందేనవేని తిరుపతి,కాంపెల్లి పోచయ్య,కోల శ్రీనివాస్, కాల్వ రవి,గుర్రం రాజేశం తదితరులు పాల్గొన్నారు.



## బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ప్రత్యేక పూజలు, అన్నదానం

కరీంనగర్, జులై 11 (వాయిస్ టుడే): కరీంనగర్ ఎంపి, జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ జన్మదినం సందర్భంగా ఇందిరా నగర్ హనుమాన్ మందిరంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అన్నదానం కార్యక్రమం నిర్వహించిన బీజేపీ నాయకులు. బండి సంజయ్ జన్మదినం సందర్భంగా కిసాన్ నగర్ లో చాడ ఆనంద్ అధ్వర్యంలో ఈ శ్రాం కార్డులు పంపిణీ కార్య్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బిజెపి నార్త్ జోన్ అధ్యక్షులు పాదం శివరాజ్ పాల్గొన్నారు. అర్హులకు ఈ శ్రం కార్డులు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాదం శివరాజ్ ,చాడ ఆనంద్, బండ రమణ రెడ్డి,జెల్లోజి చిట్టిబాబు, ఆకుల నరేష్, వుగిలే సుధాకర్, కైలాస నవీన్, నేదునూరి అనిల్, బోయిని శ్రీనివాస్,రమేష్, తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ సరస్వతి శిశు మందిర్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

కరీంనగర్, జూలై 11 (వాయిస్ టుడే): శ్రీ సరస్వతి శిశు మందిర్ ఉన్నత పాఠశాల కరీనగర్ లో విద్యభ్యాసం చేసిన 1991-92 బ్యాచ్ విద్యార్థులు సుమారు 30 సంవత్సరాల తర్వాత స్థానిక శివశాంతి శిల్పకళా గార్డెన్ ఆత్మీయ సమ్మేళనం జరుపుకున్నారు.. ఈ సందర్భంగా 10 సంవత్సరాల పాటు విద్యా బోధన చేసిన ఆచార్యులందరినీ ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఎక్కడెక్కడో స్థిరపడ్డ విద్యార్థులు అందరూ ఒక చోట చేరి తమ అనుభవాలు పంచుకుంటూ పాత రోజుల్ని గుర్తు చేసుకున్నారు. తమ చదువుకున్న పాఠశాల అభివృద్ధికి తమ సహాయ సహకారాలు అందించాలని నిర్ణయం తీసుకున్నారు. పూర్వ ప్రధాన ఆచార్యులు శ్రీ ఆయాచితుల లక్ష్మణరావు గారు ప్రసంగిస్తూ ప్రపంచవ్యాప్తంగా అత్యధిక పూర్వ విద్యార్థులు కలిగిన ఏకైక సంస్థగా శ్రీ సరస్వతి విద్యాపీఠం ని యునైటెడ్ నేషన్స్ సంస్థ గుర్తించిందని తెలియజేస్తూ విద్యా సంస్థ చేస్తున్న సేవలను ప్రశంసించారు.

కోర్ కమిటీ సభ్యులైన భీమనాతిని రంజిత్ కుమార్, శ్రీకాంత్ సింగ్, కట్ట అన్నపూర్ణ, కలికోట కృపారాణి, దుంబాల శ్రీనివాస్, తోట సంతోష్, భీమనాతిని కవిత, బొడికె వందన, బద్దం శ్రీనివాస్, చింతల గోపికృష్ణ మరియు ముక్క శశిధర్ తదితరులు కార్యక్రమం విజయవంతం కావడానికి కృషి చేశారు.

## గ్రామపంచాయతీ కార్మికులను పర్మినెంట్ చేయాలి: సిపిఐ డిమాండ్

రఘునాథపల్లి, జులై 11, (వాయిస్ టుడే) గ్రామ పంచాయతీ కార్మికులందరిని పర్మినెంట్ చేయాలని సిపిఐ పార్టీ మండల కార్యదర్శి కావటి యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత కొద్దీ రోజులుగా జరుగుతున్న గ్రామపంచాయతీ కార్మికుల సమ్మె లో భాగంగా కార్మికులంతా కలిసి మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందించడం జరిగింది. సమ్మెకు సిపిఐ పార్టీ తరఫున మండల కార్యదర్శి కావటి యాదగిరి సంఘీభావం తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ....తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామ పంచాయతీలలో యాభై వేల మంది గ్రామ పంచాయతీ సిబ్బంది పని చేస్తూన్నారని అయన తెలిపారు. వీరిలో పారిశుద్ధ కార్మికులు,స్వీపర్లు, పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్ లు, డ్రైవర్లు,కారోబార్లు,బీల్ కలెక్టర్ ఇలా వివిధ కేటగిరిలలో విధులు నిర్వహిస్తున్నరని అయన అన్నారు.వీరందరు గ్రామలలో చెత్తా చెదారం లేకుండ చేయడంతో పాటు మురికి కాలువలను శుభ్రం చేస్తూ ప్రజలు రోగాల బారిన పడకుండా గ్రామాలను శుద్ధి చేస్తున్నారని అయన అన్నారు.

వాయిస్ టుడే
జనగాత్రం - మననేత్రం

హైదరాబాద్
బుధవారం 12 జూలై 2023



## 15న కామారెడ్డి జిల్లాలో జరగబోయే రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శివసేన రెడ్డి యువ పోరాట యాత్రను విజయవంతం చేయాలి

### కోఆర్డినేటర్ రామకృష్ణారెడ్డి

కామారెడ్డి జిల్లా:జులై 11(వాయిస్ టుడే) ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి వడ్డపల్లి సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో ఈరోజు ఎల్లారెడ్డి అసెంబ్లీ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో మాట్లాడుతూ ఈనెల 15న యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి చేస్తున్న యువ పోరాట యాత్ర బస్సు యాత్రను విజయవంతం చేయాలని కోరడం జరిగింది.



## ఘనంగా తెలంగాణ ఇంజనీర్స్ డే వేడుకలు

సిరిసిల్ల, జులై 11 (వాయిస్ టుడే) నిజాం హయాంలో చీఫ్ ఇంజినీర్ గా సేవలందించిన అలీ నవాజ్ జంగ్ బహదూర్ జయంతి వేడుకలను పురస్కరించుకుని తెలంగాణ ఇంజనీర్స్ దినోత్సవాన్ని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఘనంగా నిర్వహించారు. జిల్లా అదనపు కలెక్టర్ ఎన్. ఖీమ్యా నాయక్ ముఖ్య అతిథిగా హాజరై అలీ నవాజ్ జంగ్ బహదూర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ అలీ నవాజ్ జంగ్ బహదూర్ తెలంగాణ చరిత్రలో ప్రజలెన్నడూ మరువలేని నిర్మాణాలను చేపట్టారని తెలిపారు. హైదరాబాద్లోని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని ఆర్ట్స్ కాలేజీ, ఉస్మానియా జనరల్ హాస్పిటల్, ఢిల్లీలోని హైదరాబాద్ హౌజ్, తదితర ఎన్నో చారిత్రాత్మక కట్టడాలను నిర్మించి ప్రజల అవసరాలను తీర్చారని పేర్కొన్నారు. అనేక భారీ నీటిపారుదల ప్రాజెక్టులకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా నిర్మింపచేశాడని, వీటితో పాటు నవాబ్ గోదావరి, మంజీరా నదుల మీద పెద్ద వంతెనలతో పాటు అనేక వంతెనల నిర్మాణంలో కీలకమైన పాత్ర పోషించాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఎస్ఈ రవీందర్, జిల్లా నీటి పారుదల శాఖ అధికారి శ్రీనివాస్ రెడ్డి, పంచాయితీ రాజ్ ఈఈ సూర్య ప్రకాష్, డీఈఈ లు, ఏఈఈ లు పాల్గొన్నారు

## తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో ఈనెల 12న భువనగిరిలో నాల్గవ, ఐదవ తరగతిలో ప్రవేశాల కోరకు ఎంపిక

### యువజన క్రీడల అధికారి ధనంజనేయులు

భువనగిరి, జూలై 11,(వాయిస్ టుడే ప్రతినిధి):- తెలంగాణ రాష్ట్ర క్రీడా పాఠశాలల్లో నాల్గవ,ఐదవ తరగతిలో ప్రవేశాల కోరకు వీసీ అండ్ ఎండి. స్టాఫ్ అండ్ డైరెక్టర్, టి ఎస్ ఎస్ ఎస్ హకీంపెట్ వారి ఆదేశాల ప్రకారం హకీంపేట్/ఆదిలాబాద్/కరీంనగర్ లలో ప్రవేశములు మూడు విడతలుగా నిర్వహించబడును. యాదాద్రి భువనగిరి జిల్లాలో (17) మండలల స్థాయిలో నిర్వహించిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన నాల్గవ, ఐదవ తరగతి బాల బాలికలకు ఈనెల 12వ తేదీన ఉదయం ఎనిమిది గంటలకు భువనగిరి పట్టణంలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ( హనుమాన్ వాడ) జిల్లాస్థాయి ఎంపికలు నిర్వహించబడుతుందని, నిర్వహించబోయే క్రీడలకు సంబంధించిన క్రీడా మైదానం ఏర్పాట్లను జిల్లా యువజన క్రీడల అధికారి కే ధనంజనేయులు పిడి,పిఈటిలు యాదాద్రి భువనగిరి జిల్లా వారితో కలిసి ఏర్పాట్లను పరిశీలించడం జరిగినది. మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలు జిల్లా స్థాయిలో ఈ నెల 12 రోజున ఉదయం 8 గంటలకు తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో భువనగిరి లో జరిగే జిల్లాస్థాయి ఎంపికలకు మండల స్థాయిలో ఎంపికైన బాల బాలికలు వారికి నిర్దేశించినటువంటి ధ్రువ పత్రలతో నిర్దేశించినటువంటి సమయానికి హాజరు కావలసినదిగా తెలపడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో జిల్లా క్రీడలు అధికారికి ధనంజనేయులు, పీడీలు బాలకృష్ణ, వెంకటరమణ పిఇటీలు గోపాల్, మల్లేష్, మధుసూదన్,నాగరాజు,నరసింహ చంద్రమౌళి,శేఖర్,చండీధర్, కేశనగలు, కోటేశ్వరరావు,ఐలయ్య, కార్యాలయ సిబ్బంది సైదులు, మురళి,రాజశేఖర్ పాల్గొన్నారు.



## బండి సంజయ్ జన్మదిన సందర్భంగా రాజన్న ఆలయంలో కోడె మొక్కులు

### - బిజెపి జిల్లా అధ్యక్షులు ప్రతాపరామకృష్ణ

వేములవాడ, జులై 11( వాయిస్ టుడే) వేములవాడ శ్రీ రాజరాజేశ్వర దేవాలయంలో బిజెపి నాయకుల ఆధ్వర్యంలో కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు బండి సంజయ్ జన్మదిన సందర్భంగా మంగళవారం వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో కొడేను కట్టి ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది. తదనంతర బిజెపి శ్రేణులు కేక్ కట్ చేసి ప్రజలకు మిఠాయి పంపిణీ చేయడం జరిగింది ప్రజలకోసం ప్రజా సమస్యలపై నిత్యం పోరాడే దేశం కోసం ధర్మం కోసం తపించే వ్యక్తి తెలంగాణలో అవినీతి అహంకారపు గడీల పాలనను తరిమి ప్రజా ప్రభుత్వం కోసం అలుపెరుగని పోరాటం చేస్తున్న బండి సంజయ్ నిండు నూరేళ్ళు ఆయురారోగ్యాలతో ఉండాలని , ప్రజల దీవెనలతో రాజకీయా రంగంలో మరెన్నో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని వేములవాడ ప్రజలతరుపున జన్మదినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా అధ్యక్షులు ప్రతాప రామకృష్ణ, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి రేగుల మల్లికార్జున్, రూరల్ ఎంపీపీ బండ మల్లేశం, కౌన్సిలర్ బిజెపి పట్టణ అధ్యక్షులు రేగుల సంతోష్ బాబు, బిజెపి జిల్లా అధికార ప్రతినిధి గోపు బాలరాజు, కృష్ణ స్వామి,ముప్పిడి శ్రీనివాస్,అన్నారం శ్రీనివాస్, రాజ్ కుమార్, హనుమండ్లు, మనోజ్,శేకర్, కే రాధిక,రేణుక,రాహుల్, సత్యం,బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నిందితుడు అరెస్టు

## 2,47, 970 రెడ్ మీ మొబైల్ ఫోన్ స్వాధీనం: సీఐ కిరణ్ కుమార్




వేములవాడ, జులై 11( వాయిస్ టుడే) కోనరావుపేట పోలీస్ స్టేషన్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సి.ఐ కిరణ్ కుమార్ మాట్లాడుతూ కొనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామానికి చెందిన కొమ్ము పోచయ్య అనే వ్యక్తి తన కొడుకు కొమ్ము ప్రశాంత్ బతుకుతెరువు కోసం మస్కట్ దేశం పోయాడని అతను అక్కడి నుండి డబ్బులు పంపిస్తే ఏటీఎం ద్వారా వీళ్ళు డ్రా చేసుకొని వాడుకునే వాళ్ళని, అయితే పోచయ్య ఇంటి ప్రహరీ గోడ పెట్టుటకు డబ్బులు కావాలనగా ప్రశాంత్ తన యూనియన్ బ్యాంకు అకౌంట్ నెంబర్ 064710100132494 నందు రెండున్నర లక్షలు ఉన్నాయని వాడుకోమని చెప్పాడు. పోచయ్య వెళ్లి ఏటీఎం ద్వారా డబ్బులు డ్రా చేద్దాం అని ఏటీఎం కి వెళ్లి చూడగా డబ్బులు లేవని ఏటీఎం నందు చూపెట్టింది. దాంతో బ్యాంకు నందు సంప్రదించగా 10 నుండి 13 తేదీ వరకు పలు దఫాలుగా మొత్తం 2,47,973/- రూపా యలు ఆన్లైన్ పేమెంట్ ద్వారా డ్రా అయినట్టు బ్యాంక్ వారు తెలిపారు. దాంతో పోచయ్య పోలీస్ స్టేషన్ నందు తన కొడుకు ఎకౌంట్ ని ఆన్లైన్ ద్వారా ఎవరో గుర్తు తెలియని వారు డబ్బు డ్రా చేసి మోసం చేశారని కోనరావుపేట పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేశారు. దీనిపై ఎస్సై రమాకాంత్ కేసు నమోదు చేసిన అనంతరం చందుర్తి సిఐ కిరణ్ కుమార్ దర్యాప్తు లో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని పార్వతీపురం జిల్లా ఉద్దవోలు గ్రామానికి చెందిన కర్రి నవీన్ కుమార్ వృత్తిరీత్యా హెచ్ బి సి కంపెనీ బెంగళూరు నందు సాఫ్ట్ వేర్ జాబ్ చేస్తున్నాడు గత ఫిబ్రవరిలో తన ఇంటి నందు జియో ఫైబర్ నెట్ పెట్టించుకున్నాడు అప్పుడు అతను జియో సిమ్ 9346191678 నీ తీసుకున్నాడు, తర్వాత 3 న ఒక లక్ష రూపాయలు అకౌంట్ లో క్రెడిట్ అయినట్టు నవీన్ తన జియో సిమ్ కి మెసేజ్ వచ్చింది కానీ అతనికి సంబంధించిన బ్యాంక్ అకౌంట్లో డబ్బులు జమ కాలేదు, ఇంట్రెస్ట్ 1000 రూపాయలు క్రెడిట్ అయినట్టు మెసేజ్ వచ్చింది. ఈ డబ్బులు కూడా తన బ్యాంక్ అకౌంట్లో జమ కాకపోయేసరికి తాను ఈ యొక్క జియో నెంబర్ ద్వారా పేటీఎం ఎకౌంట్ ని క్రియేట్ చేసుకుని చూడగా తన యొక్క జియో నెంబర్ కొమ్ము ప్రశాంత్ అనే వ్యక్తి బ్యాంక్ అకౌంట్ కి లింక్ అయినట్టు తెలుసుకొని ప్రశాంత్ అకౌంట్లో రెండు లక్షల నలభైవేల చిల్లర డబ్బులు ఉన్నాయని తెలుసుకొని ప్రశాంత్ ని మోసం చేసి ఆ డబ్బులు డ్రా చేసుకుందామని అనుకుని నవీన్ కుమార్ తన జియో నెంబర్ ద్వారా క్రియేట్ చేసుకున్న పేటీఎం నుండి పాలు దఫాలుగా 2,47,973/- రూపాయలు విత్ డ్రా చేసుకున్నాడని కేసు దర్యాప్తులో తేలింది. అయితే కొమ్ము ప్రశాంత్ తాను మస్కట్ కి వెళ్లే ముందు తాను జియో నెంబర్ 9346191678 నీ వాడాడు అదే నెంబర్ ని తన యూనియన్ బ్యాంక్ అకౌంట్ కి లింక్ చేసుకున్నాడు తర్వాత అతను మస్కట్ వెళ్లాక ఆ నెంబర్ ని వాడలేదు తన బ్యాంక్ అకౌంట్ కి ఆ నంబర్ నీ డిఆక్టివేట్ చేయలేదు. కొన్ని నెలల తరువాత అదే నెంబర్ని సర్వీస్ ప్రొవైడర్ నిందితుడైన కర్రీ నవీన్ కుమార్ కి కేటాయించారు, నవీన్ కుమార్ దానిని అదునుగా తీసుకొని కొమ్ము ప్రశాంత్ ని మోసం చేసి తన ఎకౌంటు ద్వారా డబ్బులు తీసుకున్నాడు. సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ఈ యొక్క కేసుని చేదించి కర్రీ నవీన్ కుమార్ ఆ డబ్బు తీసుకొని తన ఫ్రెండ్స్ తో జల్సాలకు హైదరాబాద్ వెళ్తుండగా వరంగల్ లో ఈరోజు అతనిని పట్టుకొని మొత్తం డబ్బు రెండు లక్షల 47 వేల 970 రూపాయలు అతని నుండి సీజ్ చేయడం జరిగింది.

ప్రజలకు పోలీస్ వారి విజ్ఞప్తి ఎవరైనా తమ మొబైల్ నెంబర్ ని వాడటం నిలిపివేస్తే తప్పకుండా దానికి లింక్ అయినా బ్యాంక్ అకౌంట్ కి, డిజిటల్ పేమెంట్స్ అకౌంట్ కి డి ఆక్టివేట్ చేయాల్సిందిగా తెలియజేస్తున్నాము,ఈ యొక్క కేసును చేదించి నిందితున్ని పట్టుకొని డబ్బులు రికవరీ చేసిన చందుర్తి సీఐ కిరణ్ కుమార్ ని కోనరావుపేట ఎస్సై రమాకాంత్, సిబ్బంది ఏఎస్ఐ శ్రీనివాస్ రెడ్డి, కానిస్టేబుల్ దండి నరేష్ లను జిల్లా ఎస్పీ అభినందించారు.



## బిఆర్ఎస్, బిజేపి పార్టీల నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు

కామారెడ్డి జిల్లా:జులై 11(వాయిస్ టుడే) కామారెడ్డి మండలం ఇస్రోజి వాడి గ్రామం నుండి గౌడ నవీన్ ఆధ్వర్యంలో 40మంది మరియు కామారెడ్డి పట్టణం 30వ వార్డు నుండి పద్మ ఆధ్వర్యంలో 35 మంది బిఆర్ఎస్, బిజెపి నుండి ఈరోజు కామారెడ్డి కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యాలయంలో వీరికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు వీరిని ఉద్దేశించి షబ్బీర్ అలీ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మరో నాలుగు నెలల్లో అధికారంలోకి వస్తుందని అన్నారు. పార్టీ కార్యకర్తలు అందరూ ఏకతాటిపై ఉండి సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని ఆయన కోరారు. సంక్షేమపథకాలన్నీ బిఆర్ఎస్ కార్యకర్తలకు కేటాయిస్తున్నారని ఇది చాలా దురదృష్టకరమన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే రెండు లక్షల ఉద్యోగాల భర్తీ చేస్తుందన్నారు. చేయుత పథకం కింద ప్రతి నెల 4 వేల పింఛన్ అందజేయడం జరుగుతుందన్నారు. ఖాళీ స్థలంలో గృహం నిర్మించుకుంటే వారికి ఐదు లక్షల రూపాయలు ప్రభుత్వం ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. మహిళలకు 500 కే వంటగ్యాస్ సిలిండర్ అందిస్తామన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ, నిరుద్యోగులకు నెలకు 4000 చొప్పున నిరుద్యోగ భృతి రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద 5 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తామన్నారు . వైద్యాన్ని నిరుపేద కుటుంబాలకు అందించాలని సదుద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పట్ల ఆలోచిస్తుందని దీనిని ప్రతి ఒక్కరూ గుర్తించాలన్నారు. ఈ విషయాలన్నింటినీ మీరు గ్రామానికి వెళ్లి నా తర్వాత గ్రామంలో ప్రధాన కూడళ్ల వద్ద చర్చించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్ గూడెం శ్రీనివాస్ చందు సందీప్.డీకే స్వామి. శంకర్. నర్సింలు. సుదర్శన్. సల్మాన్. శ్రీధర్ గౌడ్. జమీల్ ప్రవీణ్. శంకర్. హెూసన్న. ప్రవీణ్ రెడ్డి. వడ్ల సురేష్. తదితరులు పాల్గొన్నారు.

## సుమారు మూడు కోట్ల విలువైన రోడ్డు కబ్జాను కాపాడిన డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్



పిర్జాదిగూడ, జులై 11 ( వాయిస్ టుడే): ఫీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 13వ డివిజన్ మేడిపల్లి వెస్ట్ కమలా నగర్ లోని సర్వే నంబర్40 లేఅవుటులో బడి,గుడి, సామూహిక భవనాల కోసం కేటాయించిన స్థలాలకు నకిలీ దస్తావేజులు సృష్టించి ప్రైవేటు వ్యక్తులు పక్కా నిర్మాణాలు చేశారు. మళ్ళీ ప్రక్కనే ఉన్న సుమారు నాలుగు వందల గజాల కోట్లు విలువ చేసే రోడ్డు ఆక్రమించి చుట్టూ కాంపౌండ్ వేసి కబ్జా చేసారు.దీని నిర్మాణానికి ప్రక్క వారిని భయపెట్టి బలవంతంగా నిర్మాణం చేయించారని విశ్వసనీయ సమాచారం.రోడ్డు కబ్జాకు గురైందని గుర్తించిన కొందరు కాలనీవాసులు వారిపై చర్యలు తీసుకొని రోడ్డు ను రక్షించాలని గతంలో మున్సిపల్ కార్యాలయంలో ఫిర్యాదు చేశారు.కోట్ల విలువైన ఈ స్థలాలు అన్యాక్రాంతమైన రోడ్లు పార్కులు, ఫీర్జాదిగూడ లో డిప్యూటీ మేయర్ కుర్ర శివకుమార్ గౌడ్, మున్సిపల్ కమీషనర్ తో మాట్లాడి కాంపౌండ్ వాల్ ను కూల్చి వేయించాడు. దీంతో కాలనీవాసులు మూడు కోట్ల విలువైన స్థలాన్ని కాపాడారని ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటికైనా ఆక్కడ సీసీ రోడ్డు వేసి అందుబాటులోకి తీసుకవచ్చేలా చూడాలన్నారు.

## గ్రామపంచాయతీ కార్మికుల నిరవధిక సమ్మె

వేములవాడ, జులై 11 (వాయిస్ టుడే)బీ వేములవాడ అర్బన్, రూరల్ గ్రామపంచాయతీ కార్మికులు నిరావధిక సమ్మె 6వ రోజుకు చేరుకుంది. ఈరోజున డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కి గ్రామపంచాయతీ కార్మికులు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి 11వ పిఆర్సి ప్రకారం 19500 అమలు చేయాలి పిఎఫ్ ఈఎస్ఐ, కారోబార్ బిల్ కలెక్టర్ స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని గ్రామపంచాయతీ కార్మికునికి 10 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా అమలు చేయాలని కోరారు. ఆరోగ్య బీమా100000 ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు యమగంటి ఎల్లారెడ్డి, గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్ యూనియన్ అర్బన్ మండల అధ్యక్షుడు దుంద్రపల్లి రవీందర్, ప్రధాన కార్యదర్శి సందెల మహేష్ , బెజగం రాజశేఖర్, రూరల్ మండల అధ్యక్షుడు మల్లారం గంగరాజు, ప్రధాన కార్యదర్శి అచ్చ కాంతయ్య , బెజగం రేణుక, సందేల కనకవ్వ, చంద్రగిరి లక్ష్మి పాలొగొన్నారు.

# జనాభా పెరుగుదల అరికట్టడంలో అందరూ భాగస్వాములు కావాలి

### ప్రపంచ జనాభా దినోత్సవంలో యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి వెల్లడి

భువనగిరి, జూలై 11 (వాయిస్ టుడే ప్రతినిధి):- జనాభా పెరుగుదల వలన కలిగే అవసరాలు, అనర్థాలు, సామాజిక అసమానతలు, ఆర్థిక సమస్యల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పథి అన్నారు. మంగళవారం నాడు ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ జనాభా పెరుగుదల వలన కలిగే అవసరాలు, అనర్థాలు, సామాజిక అసమానతలు,ఆర్థిక సమస్యలు, పరిపాలన అంశాలు, ప్రకృతి అవసరాలు, మౌలిక వసతులు, జీవన ప్రమాణాల పట్ల ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. 11 జులై 1987 న ప్రపంచ జనాభా 500 కోట్లకు చేరిన సందర్భంగా ఐక్యరాజ్యసమితి సూచన మేరకు అన్ని దేశాలు ప్రతి సంవత్సరం జూలై 11 న ప్రపంచ జనాభా దినంగా పాటిస్తూ, జనాభా నియంత్రణ,పెరుగుదల,సామాజిక, ఆర్థిక,మౌళిక వసతులపై చర్చించి ప్రణాళికలు రచించి,తగు చర్యలు చేపట్టేందుకు ఆయా ప్రభుత్వాలు కృషి చేస్తున్నాయని అన్నారు. గతంలో కుటుంబంలో ఎంత మంది పిల్లలు ఉండాలో పెద్ద వారు నిర్ణయించేవారని, ప్రస్తుతం భార్య భర్త సమానమేనని, వారే నిర్ణయించుకోవలన్నారు. కుటుంబ నియంత్రణ ఆడవారికే ఎక్కువగా టుబెక్టమి చేయడం వలన ఆడవారికి ఆరోగ్య సమస్యలు తలెత్తి జీవిత కాలం ఇబ్బంది పడుతున్నారని,ఈ విషయంలో మగవారికి అవగాహనా కల్పించి కుటుంబ నియంత్రణ మగవారికి వ్యాసెక్టమికి ప్రోత్సాహించాలని సూచించారు. ఆడపిల్లపై వివక్ష చూపకూదని,లింగ సమానత్వం పాటించాలన్నారు. జనాభా పెరుగుదల వలన నిరుద్యోగం, తక్కువ వేతనానికి పని చేయవలసి వస్తుందని, మహిళల ఎదుగుదల ఉండాలంటే చిన్న కుటుంబం ఉండాలన్నారు. జనాభా పెరుగుదలకు ప్రధాన కారణాలు




నిరక్షరాస్యత, బాల్య వివాహాలు, పెళ్లి జరిగిన వెంటనే పిల్లలు కనడం, కానుపుకు కానుపుకు మధ్య ఎడం లేకపోవడం,మగపిల్లలకోసం ఎదురుచూడడం వంటి కారణాల వలన జనాభా పెరుగుదల జరుగుతున్నదన్నారు. 11 జులై 2023 ప్రపంచ జనాభా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని అన్నీ గ్రామాలు, ఆవాసాలు, పట్టణాలలో జనాభా పెరుగుదలపై ఆరోగ్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్వాడీ కార్యకర్తలు, అర్హులైన దంపతులకు కుటుంబ నియంత్రణ, సంక్షేమ పద్ధతులపై అవగాహన, ఆలోచన కల్పించేందుకు కృషి చేయాలన్నారు. ముఖ్యంగా వివాహ వయస్సు, బిడ్డకు బిడ్డకు మధ్య ఎడం, కుటుంబ నియంత్రణలో మగవారి భాగస్వామ్యం గురించి అవగాహన కల్పించాలన్నారు. తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులైన ఐ.యు.సి.డి, పి.పి. ఐ.యు.సి.డి. వేసేలా చూడాలన్నారు. జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డా.మల్లికార్జున రావు గారు మాట్లాడుతూ... ప్రపంచ జనాభా ప్రతి పన్నెండు సంవత్సరాలకు 100 కోట్ల జనాభా అధనంగా చేరుతుందని, అయితే 1999 నుండి 95 శాతం జనభా పెరుగుదల అభివృద్ధి చెందుతున్న దేశాలలో జరుగుతున్నదని, అభివృద్ధి చెందిన దేశాలలో జనాభా పెరుగుదల రేటు చాలా తగ్గిపోయి, దాదాపు నిలకడగా స్థిరంగా ఉన్నదని, దీనికి తోడు సగటు ఆయు ప్రమాణము ఘనణీయంగా పెరగడంతో ప్రపంచ వ్యాప్తంగా వృద్ధుల జనాభా ఆయా దేశాలకు శాపంగా మారిందని అన్నారు. ప్రస్తుతము మన దేశ జనాభా 140 కోట్లని, ప్రపంచ జనాభాలో 17.85 శాతంతో ప్రస్తుతము మన దేశ జనాభా పెరుగుదల రేటు 0.99 గా ఉన్నదని, మన దేశంలో ఒక చదరపు కిలోమీటరు పరిధిలో 464 మంది నివశిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఒక బిడ్డ తరువాత శాశ్వత కుటుంబ నియంత్రణ పద్దతి, తాత్కాలిక కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించిన దంపతులకు నగదు, ప్రశంసా పత్రాలతో జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా సన్మానం జరిగింది. అలాగే ఉత్తమ ప్రతిభ కనబరిచిన వైద్యాధికారులు, వైద్య సిబ్బందికి మెమెంటోలు, ప్రశంశా పత్రాలతో సత్కారం జరిగింది. కార్యక్రమంలో "స్వాతంత్ర అమృత మహెూత్సవాల సందర్భంగా కుటుంబ నియంత్రణను సంతోషకరమైన ఎంపికగా మారుద్దాం" అనే నినాదంతో ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఉప వైద్య & ఆరోగ్య శాఖాధికారి డా. యశోద, ప్రోగ్రాం అధికారులు డా. పరిపూర్ణ చారి, డా. పాపారావు, డా. వినోద్, వైద్యాధికారులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు. అంతకు ముందు ఉదయం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో జిల్లా ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి నుండి పట్టణంలోని జగదేవ్పూర్ రోడ్డు వరకు నిర్వహించిన ర్యాలీలో ఆరోగ్య కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# "గ్రీన్ ఇండియా ఛాలెంజ్" ఆశయానికి తోడుగా ప్రకృతి ప్రేమికులు



కామారెడ్డి జిల్లా జులై:11(వాయిస్ టుడే) "జీవితంలో ఒక్కొక్కరిది ఒక్కో దారి.. అందులో మొక్కలు నాటాలి, నేల బాగుండాలి, ప్రకృతిని కాపాడాలి అనుకునేవారిది అభ్యుదయమైన మనస్తత్వం అందుకోసం వారు ఎంతదూరమైన వెళ్తారు. జీవితంలో ఏం చేయడానికైన సిద్ధపడతారు అన్నారు."గ్రీన్ ఇండియా ఛాలెంజ్" సృష్టికర్త, రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ అలాంటి వాళ్లలో ప్రముఖ సైక్లిస్ట్ మోహిత్ నిరంజన్, దివ్యాంగ గ్రీన్ ఎంటర్ ప్రెన్యూర్ చంద్రకాంత్ సాగర్ లది ప్రత్యేకమైన ప్రస్థానమని వారిని ప్రశంసించారు. బేగంపేటలో ఈ ఇద్దరితో కలిసి మొక్కలు నాటిన సంతోష్ కుమార్ వీరిని ఘనంగా సత్కారించాడు.

మోహిత్ నిరంజన్, 21 ఏళ్ల ఒక నవ యువకుడు.. "గ్రీన్ ఇండియా ఛాలెంజ్"లి స్పూర్తితో సేవ్‌సాయిల్ & సస్టైనబిలిటీలి గురించి అవగాహన కల్పించేందుకు ఉత్తరప్రదేశ్ నుంచి మొదలుపెట్టి ఏడున్నర నెలల నుండి భారతదేశం అంతటా 6300 కిలోమీటర్లు సైక్లింగ్ చేయడం మాటల్లో వర్ణించలేనిదని.. ప్రకృతిపట్ల అపారమైన ప్రేమ ఉంటే తప్ప ఇది సాధ్యం కాదని జోగినిపల్లి అన్నారు. ఆశయం గొప్పదైతే.. ఆటంకాలను అవలీలగా దాటవచ్చని నిరూపించాడు చంద్రకాంత్ సాగర్.. తాను దివ్యాంగుడైనా చక్రాల కుర్చీకే పరిమితం అని తెలిసినా.. ప్లాస్టిక్ రహిత సమాజం కోసం అనునిత్యం శ్రమిస్తున్నాడని సంతోష్ కుమార్ అభినందించారు. ప్లాస్టిక్ రీసైక్లింగ్ ద్వారా నాన్ వోవెన్ సంచులను తయారుచేసే సంస్థను ఏర్పాటు చేసి తనతో పాటు మరికొంత మంది దివ్యాంగులకు ఉపాధి కల్పిస్తూ సకలాంగులకు సైతం ఆదర్శంగా నిలిస్తున్నాడని అభినందించారు. అనంతరం మాట్లాడిన సైక్లిస్ట్ మోహిత్ నిరంజన్.. జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన మొక్కల ఉద్యమం తనను కదిలించిందని. మొక్కలు నాటడం వల్ల అందరికి మేలు జరుగుతున్నప్పుడు సంతోష్ కుమార్ గారు ఒక్కరే ఇంత శ్రమ ఎందుకు పడాలని నా మనసు నన్ను ప్రశ్నించిందని. దీంతో లి"గ్రీన్ ఇండియా ఛాలెంజ్" స్పూర్తితో సేవ్ సాయిల్ థీమ్ తో ప్రజల్లో అవగాహన కల్పిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఎమ్మెల్యే జాజాల సురేందర్ గారు, ఇషా వాలంటీర్లు శైలజ, రాఘవ్, వికాస్,గ్రీన్ ఇండియా చాలెంజ్ ప్రతినిధి రాఘవ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణ కై చెట్లను పెంచాలి

### మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్



పెద్దపల్లి జిల్లాసుల్తానాబాద్ జూలై11వాయిస్ టుడే: తెలంగాణ ప్రభుత్వం ప్రతీ సంవత్సరం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న హరితహరం కార్యక్రమంలో భాగంగా సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని ఎనిమిదో వార్డు మార్కండేయ కాలనీలో మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది . ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మాట్లాడుతూ పట్టణంలో పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి వార్డులో మొక్కలు నాటుటకు అనువైన ప్రదేశాలను గుర్తించి వాటిని పెంచే విధంగా తగు చర్యలు తీసుకోవాలని కోరారు, మొక్కల పెంపకం ద్వారా వాతావరణ కాలుష్యాన్ని అదుపు చేసి స్వచ్ఛమైన ఆక్సిజన్ ను పట్టణంలో పెంపొందించేలా ఉపయోగపడుతుందని. ప్రతి ఒక్కరూ తమ ఇంటి పరిసర ప్రాంతాల్లో పండ్ల మొక్కలు పూల మొక్కలనునాటి వాటిని సంరక్షించాలని తెలియజేశారు,ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ తో పాటు హరితహారం ఇంచార్జ్ ఆరెపల్లి కుమార్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు..

## బండి సంజయ్ జన్మదిన వేడుకలు



సుల్తానాబాద్, జులై11(వాయిస్ టుడే): బిజెపి జాతీయ నాయకులు, రాష్ట్ర మాజీ అధ్యక్షులు, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పుట్టినరోజు వేడుకలను సుల్తానాబాద్ పట్టణ బిజెపి అధ్యక్షులు కూకట్ల నాగరాజు ఆధ్వర్యంలో మానసిక వికలాంగుల పాఠశాలలో పిల్లలతో కలిసి కేక్ కట్ చేసి, స్వీట్లు, పండ్లు పిల్లలకు పంపిణీ చేసి, అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ లోని పేషంట్స్ కు పండ్లు పంపిణీ చేసి పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సుల్తానాబాద్ మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్ రావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. తెలంగాణ హిందూ సామ్రాట్ సంజయ్ నిండు నూరేళ్లు సంతోషంగా ఉండాలని, మరెన్నో ఉన్నతమైన పదవులు పొందాలని, కెసిఆర్ ప్రభుత్వాన్ని తరిమికొట్టి వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరవేసి బిజెపి ప్రభుత్వం ఏర్పాటు చేసే దిశగా సంజయ్ కృషి చేయాలని మండల అధ్యక్షులు వేల్పుల రాజన్న పటేల్ కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షులు చిట్టవేణి సదయ్య, బిజెపి నాయకులు ఏగోలపు సదయ్య గౌడ్, గజబింకర్ పవన్, భూసారపు శ్రీనివాస్, ఆరెపల్లి రాహుల్, అరేపల్లి రాకేష్, మానుపాటి శంకర్, బుర్ర సతీష్ గౌడ్, పంతంగి శ్రీకాంత్, గుడ్ల వెంకటేష్, దాసరి చందు పటేల్, కట్టగోని సాయిచరణ్, లక్ష్మణ్ బీజేపీ కార్యకర్తలు, అభిమానులు, అధిక సంఖ్యలో పాల్గొన్నారు..




## జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం

### జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు

### సిరిసిల్లలోని జిల్లా రైతు వేదిక లో జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం

రాజన్న సిరిసిల్ల,జులై 11 (వాయిస్ టుడే) క్రీడలు మరియు యువజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ నెహ్రూ యువ కేంద్ర సంఘటన్, ఆదేశాల మేరకు నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో ఈనెల 14న జిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం సిరిసిల్ల లో నిర్వహించబడుతుందనీ నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు తెలిపారు.ఈ జిల్లా స్థాయి యువ ఉత్సవంలో 15 సంవత్సరముల నుండి 29 సంవత్సరముల లోపు యువతీ యువకులు పాల్గొనవచ్చుననీ అన్నారు. ఈ కార్యక్రమంలో కవిత్వము, పెయింటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ, ఉపన్యాస పోటీలు, గ్రూపు సాంస్కృతిక పోటీలు నిర్వహించబడతాయి. కవిత్వము, పెయింటింగ్, మొబైల్ ఫోటోగ్రఫీ పోటీలకు ప్రథమ బహుమతి 1000,ద్వితీయ బహుమతి 750,తృతీయ బహుమతి 500,ఉపన్యాస పోటీకి ప్రథమ బహుమతి 5000,ద్వితీయ బహుమతి 2000, తృతీయ బహుమతి 1000. గ్రూపు సాంస్కృతిక పోటీలకు ప్రథమ బహుమతి 5000, ద్వితీయ బహుమతి 2500,తృతీయ బహుమతి 1,250 లు ఇవ్వబడతాయి. ఈ రాజన్న సిరిసిల్ల జిల్లా స్థాయి యువ ఉత్సవ్, జిల్లా రైతు వేదిక చంద్రంపేట, జంక్షన్ లో తేదీ 14న నిర్వహించడం జరుగుతుంది. ఆసక్తి కలిగిన యువతీ యువకులు డైరెక్టుగా ఉదయము 9 గంటలకు జిల్లా రైతు వేదిక, చంద్రంపేట జంక్షన్, రాజన్న సిరిసిల్ల లో పాల్గొనగలరని తెలియజేయనైనది. పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా అదనపు కలెక్టర్లు ఈ నెల 14 వ తేదీన సిరిసిల్ల పట్టణంలోనీ జిల్లా రైతు వేదికలో జరగనున్నజిల్లాస్థాయి యువ ఉత్సవ్ కార్యక్రమం వాల్ పోస్టర్ లను జిల్లా అదనపు కలెక్టర్ లు బి సత్య ప్రసాద్, ఎన్ ఖీమ్యా నాయక్ లు కలెక్టరేట్ లో మంగళవారం ఆవిష్కరించారు.యువ ఉత్సవ్ కార్యక్రమంను జిల్లా యువత సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో నెహ్రూ యువ కేంద్ర జిల్లా యువజన అధికారి ఎం.వెంకట్ రాంబాబు, డిపిఆర్ఓ డిపిఆర్ఓ మామిండ్ల దశరథం లు పాల్గొన్నారు.ం

## యువజన విభాగం సమావేశాన్ని విజయవంతం చెయ్యండి

అశ్వాపురం, జులై 11: (వాయిస్ టుడే న్యూస్ ) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మండల యువజన విభాగం అధ్యక్షుడు గద్దల రామకృష్ణ విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బుధవారం మణుగూరు లోని ఆదివాసి గిరిజన భవన్ లో జరిగే నియోజకవర్గ యువజన విభాగం సమావేశానికి ప్రభుత్వ విప్ పినపాక ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు హాజరు కానున్నారు.

# కొత్తగా నియమకమైన మండల కమిటీ, గ్రామ కమిటి నాయకులను సన్మానించిన షబ్బీర్ అలీ



కామారెడ్డి జిల్లా:జులై11 (వాయిస్ టుడే) కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్నూర్ మండలము కొత్తగా నియామకమైన మండల కమిటీ మరియు గ్రామ కమిటీ నాయకులతో మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ సమావేశం ఏర్పాటు చేసి వారిని సన్మానించి దిశా నిర్దేశం చేశారు. ఈసందర్భంగా షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ గెలుపు తథ్యం కాంగ్రెస్ పార్టీలో కొత్తగా చేరిన వారిని పాతవారిని సమన్వయం చేస్తూ మండల కమిటీ గ్రామ కమిటీ ముందుకు తీసుకెళ్లాలని సూచించారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను నాయకులను గుర్తించి పార్టీ కోసం పని చేస్తున్న వారికి తప్పకుండా ఆదరిస్తుంది వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు. ఈ ప్రభుత్వం ప్రజా దోపిడి చేస్తున్న ఆరాచకాలు ప్రజలకు వివరించి చెప్పాలి. బిఆర్ఎస్ ప్రభుత్వం చెప్పేది ఒకటి చేసేది ఒకటి వారు వాగ్దానం చేసి మర్చిపోయే వాళ్లు పెన్షన్ ఇస్తామని కుటుంబంలో అర్హులైన ఇద్దరి ముగ్గురికి వచ్చే పెన్షన్ను తీసివేసి కుటుంబానికి ఒక్కరికి మాత్రమే ఇస్తున్నారు . ప్రజలకు రేషన్ షాపుల్లో ఇచ్చే తొమ్మిది రకాల నిత్యవసర వస్తువులను తీసేసి ఒక బియ్యాన్ని మాత్రమే ఇచ్చి మోసం చేస్తున్నారు. లక్షల్లో రేషన్ కార్డు పెన్షన్ దరఖాస్తులు పెండింగ్లో పెట్టేశారు దాని ఊసు ఎత్తడం లేదు.

రైతు రుణమాఫీ విద్యార్థులకు నిరుద్యోగ భృతి అర్హులైన పేదలకు డబల్ బెడ్ బెడ్రూం లు ఇవ్వలేదు. ధరణి పోర్టల్ తీసుకువచ్చి పేద ప్రజల భూమిని దోచేస్తున్నారు. రెవెన్యూ వ్యవస్థను పూర్తిగా నిర్వీర్యం చేశారు వీఆర్వో లను తొలగించి ఎమ్మార్వో వ్యవస్థ పూర్తిగా భ్రష్టు పట్టించేశారు. ప్రతి ప్రజా సంక్షేమ పథకాలలో కోత పెట్టారు. కజీ టు పీజీ విద్య అందిస్తామని పూర్తిగా విద్యావ్యవస్థను అస్తవ్యస్తం చేసి ప్రైవేటు విద్యాసంస్థలతో కుమ్మక్కై కోట్లలో దోపిడీ చేస్తున్నారు. ఆరోగ్యశ్రీ ఆసుపత్రిలో అమలు కాకపోవడంతో పేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రిలో చూపించుకోని తమ ఆస్తులు అమ్ముకొని రోడ్డు పాలవుతున్నారు. వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలను అమలు చేస్తాం. గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీ పథకాలను తీసుకువెళ్లి ప్రజలను చైతన్య వంతులను చేసి కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా సైనికుల్లా కష్టపడాలి అని సూచించారు. ఇట్టి కార్యక్రమంలో భిక్నూర్ మండల అధ్యక్షులు భీంరెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు మద్ది చంద్రకాంత్ రెడ్డి, కుంట లింగారెడ్డి,పట్టణ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సుదర్శన్, జిల్లా నాయకులు లింబాద్రి, సిద్దగౌడ్, నరసింహారెడ్డి, నరేష్, ప్రవీణ్ రెడ్డి తిరుపతి గౌడ్, నరేష్ రెడ్డి, యువనాయకులు క్రాంతి, సాయికృష్ణ, నవాజ్, శ్రీధర్, సాజిద్, తతిదరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను విమర్శిస్తే కబడ్ధార్

### తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయింది

### బీఆర్ఎస్ నేతల మాటలు ప్రజలు నమ్మరు

### టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్.



పటాన్ చెరు (వాయిస్ టుడే) తెలంగాణ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుందని టీపీసీసీ ఉపాధ్యక్షులు, మెదక్ పార్లమెంట్ ఇన్‌చార్జి గాలి అనిల్‌కుమార్ అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటీఆర్ ఎన్నికల సమయంలో ఉచిత కరెంట్ ఇస్తాం, రైతులకు రుణ మాఫీ చేస్తాం, పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తామని హామీల వర్షం కురిపించి, అధికారంలోకి వచ్చాక రైతులను పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే రైతులను సరైన న్యాయం జరిగిందన్నారు. 2004లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఉచిత విద్యుత్ ఫైల్‌పై సంతకం చేసి కాంగ్రెస్ రైతు ప్రభుత్వం అని చాటుకుందన్నారు. బీఆర్ఎస్ మంత్రులు టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డిపై, కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి మంత్రి కేటీఆర్ కుట్రలు పన్నుతున్నారన్నారు. బీఆర్ఎస్ నేతల మాటలు ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని, మరో మూడు నెలల్లో ప్రజలే వారికి బుద్ధి చెబుతున్నాని గాలి అనిల్‌కుమార్ అన్నారు. ప్రభుత్వం రైతులు పండించిన పంటను సరైన సమయంలో కొనుగోలు చేయకుండా, కొన్న పంటకు గిట్టుబాటు ధర కల్పించకుండా అన్నదాతలను మోసం చేసిందన్నారు. రైతులకు అది చేస్తాం, ఇది చేస్తామని మాయ మాటలు చెప్పి రైతులతో ఓట్లు వేయించుకుని గద్దెనెక్కిన బీఆర్ఎస్ ప్రభుత్వం రైతులకు చేసిందేమీ లేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే ముందు రైతుల రుణాలు మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి పెరుగుతున్న ఆదరణ చూసి బీఆర్ఎస్ నేతలకు నిద్రపట్టడం లేదని, కుట్రలతో కాంగ్రెస్ పార్టీ, రేవంత్‌రెడ్డిపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారన్నారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు చేసినా, ప్రజలు మీ మాట నమ్మో పరిస్థితుల్లో లేరని అనిల్‌కుమార్ హెచ్చరించారు. తెలంగాణలో బీఆర్ఎస్ పని అయిపోయిందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని అనిల్‌కుమార్ స్పష్టం చేశారు.

## ఫైలేరియాసిస్ పై అవగాహన కలిగి ఉండాలి

మంచిర్యాల జూలై 11 (వాయిస్ టుడే) విద్యార్థులు ఫైలేరియాసిస్ (బోదకాలు) వ్యాధి పై అవగాహన కలిగి ఉండాలని అర్బన్ హెల్త్ సెంటర్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్వేత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయ యందు ఫైలేరియాసిస్ వ్యాధి నియంత్రణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఫైలేరియాసిస్ వ్యాధికి కారణాలు , నియంత్రణకు చేపట్టవలసిన చర్యలు , వాడవలసిన మందులు గురించి విద్యార్థులకు వివరంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్యశాఖ సభ్యులు ఆఫీసర్ వాందేవ్, హెల్త్ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ శ్రీనివాస్ సిహెచ్ఓ రామ్మూర్తి అర్బన్ హెల్త్ సెంటర్ సి ఓ అపర్ణ పాఠశాల ప్రిన్సిపల్ జె.స్వప్న తదితరులు పాల్గొన్నారు



## కమిషనర్‌కి బోడుప్పల్ ప్రధాన రహదారుల కోసం వినతి పత్రం ఇచ్చిన వై బాలరాజు గౌడ్

బోడుప్పల్, జులై 11 ( వాయిస్ టుడే ): బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతనంగా వచ్చిన కమిషనర్ వేణుగోపాల్ రెడ్డి, నీ మేయర్ సామల బుచ్చిరెడ్డి శాలువతో సన్మానం చేయడం జరిగింది. తర్వాత కమిషనర్ కి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.బోడుప్పల్ ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. కుక్కలు తో ప్రధాన రోడ్లపై గుంతలు పడి ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. ప్రధానంగా అంబేద్కర్ విగ్రహం నుండి కృష్ణని టెంపుల్ వెళ్లే దారి పూర్తిగా చెడిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. అంబేద్కర్ విగ్రహం నుండి చిలుక నగర్ వెళ్లే ప్రధాన రోడ్డుపై మీ యొక్క దృష్టి పెట్టాలని నూతనంగా వచ్చిన కమిషనర్ ప్రత్యేకంగా మొట్టమొదటి రోడ్లు బాగు చేయాలని కార్పొరేషన్ పరిధిలోని వివిధ కాలనీలలో కుక్కలు పందులతో ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. వాటిపై దృష్టి పెట్టి కుక్కల్ని పట్టుకొని వాటికి ఆపరేషన్ చేయాలనీ వాటి నుండి ప్రజలను రక్షించాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో అఖిలపక్ష కమిటీ అధ్యక్షులు ఎల్లగొని బాలరాజ్ గౌడ్, ప్రధాన కార్యదర్శి రాపోలు శంకరయ్య, సలహాదారులు ఏనుగుల లక్ష్మయ్య, సాయిని అమృతం, రాపోలు నారాయణ, బద్ధుల సత్యనారాయణ యాదవ్, వర్కింగ్ కమిటీ సభ్యులు రాపోలు రామస్వామి, ఎర్ర మైసి ఐలయ్య, ఉపాధ్యక్షులు బోడగల్ల సదానంద్,డోంకాని హరినాథ్ గౌడ్, సంటి కిషన్,ఎలగాందుల రాములు, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఆర్విన్ ట్రీ పాఠశాలలో ఎన్నికలు




కరీంనగర్ జూలై 11(వాయిస్ టుడే )స్థానిక వాసుదేవకాలనీలోని అర్విన్ ట్రీ ఉన్నత పాఠశాలలో క్యాబినెట్ఎన్నికలను నిర్వహించారు. పాఠశాలలో ఉన్న గ్రూపులు ఎలిక్సిర్, కాస్మస్, వోవైసీస్ నుంచి ఒక్కో గ్రూపులో నుంచి ఒక అబ్బాయిని, అమ్మాయిని పరోక్ష పద్ధతిలో నాయకులుగా ఎన్నుకొని పాఠశాల హెడ్బాయ్, హెడ్గార్ల్ లను ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకున్నారు. ఈ ఎన్నికల్లో ఆరో తరగతి నుంచి పదో తరగతి వరకు గల విద్యార్థులు, ఉపాధ్యాయులు తమ తమ ఓటు ద్వారా ఎన్నుకున్నారు. అనంతరం ఓట్ల లెక్కింపు చేపట్టి అత్యదిక ఓట్లను సాధించిన విద్యార్థిని హెడ్బాయ్, హెడ్ గర్ల్ ప్రకటించారు. అనంతరం పాఠశాలల చైర్మెన్ బి.రమణరావు మాట్లాడుతూ..ఎన్నికల సరళి ఏ విధంగా ఉంటుందో విద్యార్థులలో అవగాహన కల్పించడానికి ప్రతి సంవత్సరం ఎన్నికలను నిర్వహిస్తున్నామని తెలిపారు. ఒక నాయకుడిని ఎన్నుకోవడానికి వారిలో ఏఏ అంశాలను పరిశీలనలోకి తీసుకోవాలో విద్యార్థులను ఎన్నికల ద్వారా తెలుస్తుందని వివరించారు. అనంతరం విజేతలుగా నిలిచిన విద్యార్థులను పాఠశాలల కరస్పాండెంట్ బి. విజయలక్ష్మి అభినందనలు తెలిపారు.ం

## ముప్పిరి తోట సర్పంచ్ నిధుల దుర్వినియోగంపై డిఎల్పిఓ విచారణ

సుల్తానాబాద్: జూలై11వాయిస్ టుడే: ఎలిగేడు మండలం ముప్పిరి తోట సర్పంచి ఐలయ్య యాదవ్ గ్రామ అభివృద్ధికి వచ్చిన నిధులను దుర్వినియోగం చేశాడని ఇదే గ్రామానికి చెందిన కందుల కొమురయ్య జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో మంగళవారం పెద్దపెల్లి డీఎల్పిఓ వేణుగోపాల్ ముప్పిరి తోట గ్రామ పంచాయతీలో విచారణ జరిపారు. గ్రామంలో వీధి దీపాలు పెట్టకుండా పెట్టినట్లు వేల రూపాయల బిల్లులు పెట్టుకున్నారని గ్రామంలో ఆరవై ట్రిప్పుల మట్టి పోసి వంద ట్రిప్పుల మట్టి పోసినట్లు అధికారుల అండదండలతో దొంగ బిల్లులు పెట్టుకొని నిధులు స్వాహా చేశారని సమాచార హక్కు చట్టం ద్వారా అడిగిన సమాచారం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని సర్పంచి సెక్రటరీ కుమ్మక్కై నిధుల దుర్వినియోగానికి పాల్పడినట్లు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేయడంతో గ్రామపంచాయతీ రికార్డులను తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ విద్యుత్ దీపాలు పెట్టడంలో పెద్ద మొత్తంలో అవినీతికి పాల్పడి నిధులు దుర్వినియోగం చేశారని ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు డిఎల్పిఓ తెలిపారు.